


# విజయభాను





విశాఖపట్నం, బుధవారం 24-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 194 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## విద్యారంగంలో

# నాణ్యత పెరగాలి

- ఉద్యోగావకాశాలు పెంచే మార్గాలు సుగమం కావాలి
- ప్రజలు స్వయంగా అభివృద్ధి సాధించాలి
- ఘనంగా శ్రీసిటీలో ట్రిపుల్ ఐటీ స్నాతకోత్సవం
- ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



చిత్తూరు: విశ్వవిద్యాలయాల సంఖ్యను పెంచడం మంచిదేనని, అయితే అంతేస్థాయిలో విద్యారంగంలో నాణ్యత పెరగాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా 65 శాతంమంది 35 ఏళ్లలోపు వారే ఉండటం మన బలమని ఆయన అన్నారు. చిత్తూరు జిల్లా శ్రీసిటీలో ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఐటీ మొదటి స్నాతకోత్సవంలో వెంకయ్య పాల్గొన్నారు. ట్రిపుల్ ఐటీ ద్వారా విద్యార్థులకు చక్కటి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. 2015లో కేంద్ర మంత్రి హోదాలో ఈ ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేశానని గుర్తు చేసుకున్నారు. దేశంలో 900 విశ్వవిద్యాలయాలున్నాయనీ, అదే స్థాయిలో నాణ్యత ప్రమాణాలు కూడా పెరగాలని అన్నారు. దేశంలో ఎన్నికల వేళ రాజకీయ నాయకులు ప్రజలకు తాత్కాలిక ఆనందాన్ని ఇచ్చే హామీలు ఇస్తున్నారని, అయితే తరువాయి 2లో..




## మీ చేతిలో.. మీ ఓటుతోనే

# దేశభవిష్యత్తు



ఐఈడీ బాంబు కన్నా..
ఓటరు ఐడీ శక్తివంతమైంది
ప్రజాస్వామ్యానికి ఓటు ఆయువుపట్టు
ఓటు హక్కు వినియోగించుకున్న ప్రధాని
తల్లి ఆశీర్వాదం తీసుకున్న మోదీ

అహ్మదాబాద్: ఐఈడీ బాంబుల కన్నా.. ఓటరు ఐడీ అత్యంత శక్తివంతమైనదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మంగళవారం అహ్మదాబాద్‌లో ఓటేసిన తర్వాత ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాదులకు ఐఈడీ బాంబులే ఆయుధాలు అని, కానీ ప్రజాస్వామ్యానికి ఓటరు ఐడీయే శక్తి అని మోదీ అన్నారు. ఐఈడీ (ఇంప్రవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్స్ డివైస్) కన్నా ఓటరు ఐడీ శక్తివంతమైనదని కచ్చితంగా చెప్పగలనని మోదీ అన్నారు. మన ఓటరు ఐడీల శక్తి అందరూ అర్థం చేసుకోవాలని మోదీ తెలిపారు. మూడవ దశ ఎన్నికల్లో స్వంత రాష్ట్రంలో ఓటు వేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు మోదీ చెప్పారు. కుంభమేళాలో నదీ స్నానం చేసిన తర్వాత ఎంత పవిత్రంగా భావిస్తామో, అలాగే ప్రజాస్వామ్యంలో ఓటు వేసిన తర్వాత అంతే పవిత్రంగా ఫీలవుతామని మోదీ అన్నారు. అహ్మదాబాద్‌లోని రాణిప్‌లో ఉన్న నిషాన్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో మోదీ ఓటేశారు.

ఓటు హక్కు వినియోగించుకున్న మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అహ్మదాబాద్ రనిప్‌లోని నిశన్ హయ్యర్ సెకండరీ స్కూల్ పోలింగ్ కేంద్రంలో ప్రధాని తరువాయి 2లో..



## తెలంగాణ ఇంటర్ బోర్డు నిర్వాకంతో

# చెలరేగిన అలజడి

- మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి యత్నం
- విద్యార్థుల తల్లిదండ్రులు సహా ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు
- తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం
- బోర్డు కార్యదర్శి అశోక్ వెల్లడి



హైదరాబాద్: తెలంగాణ ఇంటర్ బోర్డు నిర్వాకంతో చెలరేగిన అలజడి మరింత తీవ్ర రూపం దాల్చుతోంది. వరుసగా రెండో రోజూ ఉద్రిక్తత కొనసాగింది. ఇంటర్‌బోర్డు ముట్టడికి విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఇంటర్‌బోర్డు కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున విద్యార్థులు, వారి తల్లి దండ్రులు చేరుకున్నారు. ఆందోళనకారులను నిలువరించేందుకు భారీ సంఖ్యలో పోలీసులు అక్కడ మోహరించారు. మరోపక్క తరువాయి 2లో..

## గుజరాత్ సర్కార్‌కు సుప్రీం సంచలన ఆదేశం

న్యూఢిల్లీ: పదహారేళ్ల క్రితం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు మంగళవారంనాడు సంచలన తీర్పునిచ్చింది. 2002లో గుజరాత్‌లో జరిగిన అల్లర్లలో సామూహిక అత్యాచారానికి గురైన బిల్కిస్ బానోకు రెండు వారాల్లోగా రూ.50 లక్షల నష్టపరిహారం, ఉద్యోగం, నివాసం కల్పించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కూడా భారత ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్‌తో కూడిన ధర్మాసనం తీర్పునిచ్చింది. తప్పిదాలకు పాల్పడిన అధికారులకు పెన్షన్ ప్రయోజనాలను నిలిపివేయాలని, ముంబై హైకోర్టు దోషులుగా తేల్చిన ఐపీఎస్ అధికారికి రెండు ర్యాంకులు డిమోట్ (తగ్గించాలని) చేయాలని ఆదేశించింది. అప్పట్లో 19 ఏళ్ల వయస్సున్న బానో తన కుటుంబ సభ్యులతో తరువాయి 2లో..

## ఒకే ఏడాదిలో

# 22 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు

### ఎన్నికల ప్రచారంలో రాహుల్ హామీ

దుంగర్‌పూర్ (రాజస్థాన్): కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒకే ఏడాదిలో 22 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాజస్థాన్‌లోని దుంగర్‌పూర్‌లో మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. గత ఐదేళ్లలో అన్ని వర్గాల వారికి ప్రభుత్వం అన్యాయం చేసిందని, ముఖ్యంగా గిరిజనులకు ప్రభుత్వ ఫలాలు ఏమీ అందలేదని మండిపడ్డారు. రాబోయే ఐదేళ్లలో తాను అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మోదీ కేవలం 15-20 మందితో ప్రభుత్వం నడుపుతున్నారని మండిపడ్డారు. ఏప్రిల్ 29, తరువాయి 2లో..

## ఈవీఎం లోపాలపై సమీక్ష సమావేశం

### వీవీప్యాట్లకు 9వేలకోట్లు ఖర్చుపెట్టి ఏంచేశారు?

### ముంబయిలో సీఎం చంద్రబాబు

ముంబయి: ఈవీఎంలలో లోపాలను సరిదిద్దడంలో ఎన్నికల సంఘం విఫలమవుతోందని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ఆరోపించారు. చాలా దేశాలు బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. కాంగ్రెస్-ఎన్సీపీ కూటమికి ఎన్నికల ప్రచారం నిమిత్తం ముంబయి వెళ్లిన ఆయన.. ఈవీఎం లోపాలపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారు. 50 శాతం వీవీప్యాట్ స్లిప్పులు లెక్కించాలని 23 పార్టీలు సుప్రీం తరువాయి 2లో..







## ప్రశాంతంగా ముగిసిన

# మూడో విడత పోలింగ్

### గుజరాత్‌లో ఎవరి ధీమా వారిదే..

దిల్లీ: పశ్చిమ్ బంగ, యూపీ మినహా మిగతా రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికల మూడో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 13 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని 115 నియోజవకర్గాల్లో పోలింగ్ జరిగింది. మధ్యాహ్నం మూడు గంటల వరకు 51.15శాతం పోలింగ్ నమోదైనట్టు ఈసీఐ ప్రకటించింది. సాయంత్రం 5గంటల సమయానికి క్యూ లైన్లలో వేచి ఉన్న ఓటర్లకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. మొత్తం 1640 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 18.85 కోట్ల మంది ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. ఇందుకోసం మొత్తం 117 నియోజకవర్గాల్లో 2.10లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా భద్రతా బలగాలను మోహరించారు. ముందు మాక్ పోలింగ్ నిర్వహించిన ఎన్నికల సిబ్బంది ఈవీఎంలు సరిగా పనిచేస్తున్నాయని నిర్ధారించుకున్నాకే ఓటింగ్ ప్రక్రియ మొదలు పెట్టారు. ఈ తరువాయి 2లో..

# దీవిస్ ఆధ్వర్యంలో నీటి సరఫరా



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడలో వున్న దీవిస్ కంపిని చుట్టు ప్రక్కల ప్రాంతాల లోని పంచాయతీలలో వేసవి కాలం లో నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి కావాల్సిని చర్యలు చెపట్టామని దీవిస్ అధికారులు తెలిపారు.

నీటి ఎద్దడి ఎక్కువుగా వున్న గుడివాడ, మూలకుద్దు, గ్రామాలలో మంగళవారం నుండి వాటర్ ట్యాంకర్లతో నీటి సరఫరా ను ప్రారంభించామని 21 ట్యాంక్ లతో నీటిని గ్రామాలలో ప్రజలకు కార్పొరేట్ సామాజిక భాద్యత విబాగం అధి కారులు పర్యవేక్షణలో అయా గ్రామ పెద్దల సహకారంతో పంపిణి చేసారని, ఇప్పటికే దీవిస్ అధికారులు పలు గ్రామాలను పర్యటించి నీటి లబ్యత వివరాలు సేకరించారని నీటి ఎద్దడి అధి.కంగా ఉన్న ప్రాంతాలకు దశల వారీగా ట్యాం కర్లతో నీటి సరఫరా చేస్తున్నామన్నారు. వేసవి కాలం సందర్భంగా సమీప పంచాయతీల లో ఐదు చలివేంద్రాలు ప్రాధమికంగాఏర్పాటు చేశామని వీటి ద్వారా త్రాగు నీటిని మజ్జిగను అందిస్తామని అన్నారు.

ఆర్ఓ ప్లాంట్ ద్వారా మినరల్ వాటర్ ను పొందెందుకు ప్లాంట్ ఆపరేటర్ ను సంప్రధించ వచ్చని అదికారులు తెలిపారు.

# అమర్‌నాధ్‌కు పలువురు పరామర్శ



అనకాపల్లి : అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధి గుడివాడ అమర్‌నాధ్‌ను పలువురు ఫోన్ ద్వారా పరామర్శ చేసారు. ఎన్నికల అనంతరం విహారయాత్రకు అమర్ శ్రీలంక వెళ్లారు. అయితే ఆయన బస చేసిన హొటల్‌కి సమీపంలో ఈస్టర్ డే రోజున పెద్ద ఎత్తున బాంబు పేలుళ్లు జరిగాయి. ఈ పేలుళ్లలో సుమారు 310 మంది మృతి చెందారు. బాంబుపేలిన సంఘటన నుండి అమర్‌నాధ్ తృటిలో తప్పించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు, సహ చరులు, పార్టీ నేతలు అమర్‌నాధ్‌కు ఫోన్ చేసి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆశీర్వాదం దేవుడు ఆశీస్సులే తనను బ్రతికించాయని ఈసందర్భంగా అమర్ తెలిపారు. సంఘటనను ఆయన వివరించారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని, బాధితులు పరిగెట్టిన తీరు తనను కలిచివేసింధని ఆవే దన వ్యక్తం చేసారు. సురక్షితంగా ఆయన సహచరులతో సోమ వారం రాత్రి విశాఖ చేరుకున్నారు. ఆయన నివాసానికి పలువురు వెళ్లి సంఘటన తీరును అడిగి తెలుసు టకున్నారు పార్టీ రాష్ట్ర నాయకత్వం కూడా, ఆయనను సంఘటనపై అడిగి తెలుసు కున్నట్లు సమాచారం ఏది ఏమైనా అమర్‌నాధ్ ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకోవడంతో అభిమానులు కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణసాయి దివ్యమందిరం నాల్గవ వార్షికోత్సవం



అనకాపల్లి : పట్టణంలో గవరపాలెం శంకర్ థియేటర్ సాయినగర్ వద్ద వెలసిన శ్రీ కృష్ణసాయి దివ్యమందిరం నాల్గవ వార్సికోత్సవాన్ని మందిర నిర్వాహకులు ఎల్లపు వెంకటరమణ, విజయ లక్ష్మి దంపతులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, స్వామివారి మూలవిరాట్‌కు పాలభిషేకం, సాయివ్రతాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్సికోత్సవం సందర్భంగా ఆలయంమంతా భక్తులతో కిట కిటలాడింది. సాయి బాబా వారినామంతో ఓం సాయి, శ్రీసాయి, జయ జయ సాయి నామ సంకీ ర్తనతో భజనా కార్యక్రమంతో గుడి ప్రాంగణమంతా మారు మ్రోగిపోయింది. అనంతరం పెద్ద ఎత్తున అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్యాహ్నం బాబా వారిని పల్లకీలో పురవీధుల్లో ఊరేగించారు. సాయంత్రం దూపహారతి, దీపారాధన, తేజో హారతితో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ సాయి సేవా భక్తులు, ఆలయ కమిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు,లారీ ఢీ - మహిళ మృతి





యలమంచిలి : మండలంలో పులపర్తి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై మంగళ వారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా పలువురికి తీవ్ర గాయా లయ్యాయి. వివరాల్లోకి వెళితే భద్రాచలం నుండి విశాఖపట్నం వైపు వెళుతున్న ఆర్‌టిసి బస్సు ముందు వెళుతున్న లారీని ఓవర్‌టాక్ చేస్తుండగా లారీ బస్సు ప్రక్కప్రక్కగా ఢీ కొనడంతో బస్సుకి ఎడమవైపు కూర్చున్న ప్రయాణికులలో ఏలూరుకి చెందిన బి.రమణమ్మ(50) అక్కడి కక్కడే మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలు, మరి కొందరికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా వుండ డంతో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలిం చారు. యలమంచిలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరాలు పూర్తిగా తెలియాల్సి వుంది.

# మందుబాబులకు జైలుశిక్ష

పరవాడ: పరవాడ ట్రాఫిక్ స్టేషన్ పరిదిలో గల తొమ్మిదిమంది మందుబాబులును కోర్టులో హాజరు పరచగా ముగ్గురుకు జైలు అపరాధ రుసుము విధించింది. దీనికి సంబంధించి పరవాడ ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారము మద్యం సేవించి వాహనాలునడిపిన తొమ్మిది మందిని కోర్టులో హాజరుపరచగా వారి వద్దనుండి మెత్తముపదివేలఎనిమిది వందలు రూపాయాలు రుసుము విధించింది. అందులో అనకాపల్లి మండలముపెదపాలెంగ్రామానికిచెందిన లారీడ్రైవర్ ఇ.యల్లాజీతండ్రిలక్ష్మణ్‌రావుకు మూడురోజులు జైలుశిక్ష రెండు వేలు రూపాయులు అపరాద రుసుము, యాభైఐదోవవార్డు దేశపాత్రుని పాలెం పరిదిలోగల సాయినగర్ కోలనీకి చెందినఆటోడ్రైవర్ డి.కనకారాజుతండ్రినూకరాజుకు ఒకరోజు జైలు రెండువేలురూపాయలు రుసుము, అచ్చుతాపురము మండలము ఇరువాడకుచెందిన ద్వీచక్ర వాహన దారుడు సి.రామకృష్ణ తండ్రి సత్య నారాయణకు ఒకరోజు జైలు పదిహేను వందలు అపరాధరుసుము కోర్టు విదించిందిని ఎస్.ఐ రామకృష్ణ తెలిపారు.

# గోస్తనీనదిలో అక్రమంగా ఇసుక రవాణా



భీమునిపట్నం : తగరపువలస గోస్తనీనదిలో అక్రమ ఇసుక రవాణా యద్దేచ్ఛ గా పట్టపగలు కొల్ల గోడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమన్వారం. అసలే భీమిలి తగరపువలస ప్రాంతాల్లో మంచి మంచి నీటి కోసం జనాలు అల్లాడి పోతుంటే ఇసుకను తరలించుకు పోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. వెంటనే అదికారులు వెంటనే స్పందించి గోస్తనీనదీ లో అక్రమ ఇసుక రవాణా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బాడ్మింటన్‌లో ఉచిత శిక్షణ

విజయనగరం: జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న శార్వాణి పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో బాడ్మింటన్ వేసవిఉచిత శిక్షణ శిబిరాన్ని ఈ నెల 26 నుండి నిర్వహిస్తున్నట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో బాడ్మింటన్ క్రీడ పట్ల ఆసక్తి కలిగినవిద్యార్థులకు జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ సౌజన్యంతో ఉచితంగా శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్ధులు కేవలంచదువుల మీదే శ్రద్ధ పెట్టడం కాకుండా క్రీడల పట్ల కూడా ఆసక్తి కనబర్చాలన్నారు. క్రీడలు వలన ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పొందడంతో పాటు మానసిక ధృడత్వంను పొందవచ్చునన్నారు. జాతీయ క్రీడాకారుడు జమ్ము త్రినాద్ ఆధ్వర్యంలో విద్యార్ధులకు ఈ నెల 26 నుండి మే 21 వరకు వరకు బాడ్మింటన్ క్రీడలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన ప్రతీ విద్యార్థి వేసవి శెలవుల్లో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ శిక్షణ శిబిరాన్ని ప్రతీ రోజు ఉదయం 05-45 గం॥ల నుండి 08-00 గం॥ల వరకు, అదే విధంగా సాయంత్రం 4-30 గం॥ల నుండి 6-00 గం॥ల వరకు రెండు పూటల కంటోన్మెంటులోగల శార్వాణీ పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో నిర్వహించనున్నట్లుగా ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ పేర్లను ఫోనునంబర్లు 9963623717, 9866655524లకు ముందుగా తెలిపి, నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు.

# చలివేంద్రాలు ఏర్పాటుపై హర్షం

విజయనగరం: వేసవిలో ప్రజల దామార్తిని తీర్చేందుకు ఎంతగానోఉపయుక్తంగా ఉండే చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో ముదాహమని జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ అన్నారు. మంగళవారం నాల్గవతరగతి ఉద్యోగులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ జె.వెంకటరావు, ఎ.పి.ఇ.ఎ వ్యస్థాపకురాలు ఎం.శేషాకుమారి, నాల్గవతరగతి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు తెన్నేటి సీతారామశాస్త్రి, ప్రధాన కార్యదర్శి ఏర్ని శ్రీనివాసరావు, తాలూకా సంఘం అధ్యక్షులు ఎం.గంగాప్రసాదరివు, కార్యదర్శి పి.చంద్ర శేఖరరావు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# జవహర్ బాలభవన్‌ను వేసవిలోనూ సద్వినియోగం చేసుకోవాలి

యానాం : వేసవి సెలవుల్లో సైతం పూర్తిస్థాయిలో అందుబాటులో వుండే జవహర్ మినీ బాలభవన్‌ను విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు సహకరించాలని ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాళే సాయినాధ్ కోరారు. 6 నుంచి 16 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థినీ, విద్యార్థులకు యానాం హైస్కూల్ రోడ్డులో గల జవహర్ మినీ బాలభవన్ అందుబాటులో వుంటుందని సాయినాధ్ తెలిపారు. శాస్త్రీయ నృత్యం, గాత్ర సంగీతం, సృజనాత్మకత చిత్రలేఖనం, కుట్లు, అల్లికలు, వాయిద్య సంగీతంతో పాటు గ్రంథాలయం, క్రీడా విభాగాల్లో శిక్షణ పొందగోరే వారు బాలభవన్ కార్యాలయంలో సూపర్‌వైజర్ చింతా కొండలరావు (మొబైల్ నెంబర్లు 9441562467, 6301172335)ను సంప్రదించాలన్నారు.

మంగళవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 4 గంటల నుండి 6.30 వరకు, ఆదివారం ఉదయం 8.30 గంటల నుండి 11 గంటల వరకు చిన్నారులు పై విభాగాల్లో శిక్షణ పొందవచ్చునని సాయినాధ్ తెలిపారు. ఈనెల 24వతేదీ నుండి అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించడం జరిగిందని, సెలవుల్లో బాలభవన్‌ను అన్ని ప్రాంతాల చిన్నారులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సాయినాధ్ కోరారు.

## అజ్ఞాన అంధకారాన్ని తొలగించే దివిటీ పుస్తకం



విజయనగరం: అజ్ఞాన అంధకారాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించే దివిటీ పుస్తకం అని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొద్దుల నరసింగరావు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, విజయనగరం పట్టణశాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మంచి పుస్తకం విజ్ఞానాన్ని అందిస్తుందని, మార్గ నిర్దేశం చేస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్ డాక్టర్ డొల్లు పారినాయుడు మాట్లాడుతూ మానసిక పరివర్తన తీసుకువచ్చి సన్మార్గంలో నడిచేందుకు మంచి పుస్తకం తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెన్నేటి శ్రీసూర్యనారాయణమూర్తి, సుభద్రాదేవి, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# మీ చేతిలో.. మీ ఓటుతోనే దేశభవిష్యత్తు

ఓటు వేశారు. అంతకుముందు గాంధీనగర్‌లోని తన మాతృమూర్తి నివాసానికి చేరుకున్న మోదీ.. ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన వెంట భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా కూడా ఉన్నారు. ఓటు వేసిన అనంతరం మోదీ మీడియాతో మాట్లాడుతూ.. సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలాని ప్రజలకుపిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మూడో దశ ఎన్నికల పోలింగ్ మంగళవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 116 నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతోంది. గుజరాత్‌లోని 26 లోక్‌సభ నియోజకవర్గాల్లో అభ్యర్థులు తమ భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో కీలకమైన మూడో దశ పోలింగ్ జరిగింది. ప్రధాని మోదీ, భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్‌షా సహా పలువురు నేతలు, ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దేశంలోని 13 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 116 నియోజకవర్గాల నుంచి 1,640 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. వాస్తవానికి మూడో దశలో భాగంగా 115 స్థానాల్లో పోలింగ్ జరగాల్సి ఉంది. త్రిపురలోని త్రిపుర-తూర్పు లోక్‌సభ స్థానం ఎన్నిక రెండో దశ నుంచి మూడో దశకు వాయిదాపడింది. దీంతో నియోజకవర్గాల సంఖ్య 116కు చేరింది. రాహుల్‌గాంధీ, అమిత్‌షా, ములాయంసింగ్ యాదవ్, జయప్రద, వరుణ్ గాంధీ, సుప్రియా సూలె, శశిథరూర్, మల్లికార్జున్ ఖర్గే తదితరులు మూడో దశలో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

తల్లి ఆశీర్వాదం తీసుకున్న మోదీ

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మంగళవారం ప్రారంభమైన మూడో దశ ఎన్నికల పోలింగ్‌లో ప్రధాని ట్విటర్ ద్వారా ప్రజలకు సందేశమిచ్చారు. మూడో విడత ఎన్నికల్లో భాగంగా ఓటు వేసేందుకు ప్రజలు భారీ సంఖ్యలో పోలింగ్ బూత్‌లకు తరలిరావాలి. మీ ఓటు చాలా విలువైనది. దేశ భవిష్యత్తును మీ ఓటే నిర్ణయించబోతోంది.

## ఓటేసిన ఎల్‌కే అద్వానీ

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు ఎల్‌కే అద్వానీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అహ్మదాబాద్‌లోని షాహపూర్ హిందీ పాఠశాలలో అద్వానీ ఓటేశారు. 2014 ఎన్నికల వరకు గాంధీనగర్ నుంచి లోక్‌సభకు అద్వానీ ప్రాతినిధ్యం వహించారు. అద్వానీ ఎంపీగా ఉన్న గాంధీనగర్ స్థానాన్ని ఈసారి బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాకు కేటాయించడం అందరికీ తెలిసిందే. అయితే తాను ఎన్నికల్లో పోటీ చేయనని అద్వానీ చెప్పిన తర్వాతే బీజేపీ ఈ నిర్ణయం తీసుకున్నదని ఆయన సన్నిహితుడు ఒకరు వెల్లడించారు. అయితే అద్వానీకి ఈ ఎన్నికల్లో చోటు దక్కకపోవడంపై పలు విమర్శలు వచ్చాయి. 91 ఏళ్ల అద్వానీతోపాటు 75 ఏళ్లు పైబడిన మరికొందరు ముఖ్య నేతలకు కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించలేదు. గర్వాల్ ఎంపీ బీసీ ఖండూరి (84), నైనితాల్ ఎంపీ భగత్ సింగ్ కోష్యారీ (76), గుజరాత్ ఎంపీ బిజోయ చక్రవర్తి (79)లకు కూడా టికెట్లు ఇవ్వలేదు. 1990ల్లో తన రథయాత్ర సాయంతో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత అద్వానీ సొంతం. అయోధ్యలో రామ మందిర నిర్మాణం అన్నది ఆయన ప్రధాన ఎన్నికల ఆయుధంగా మారింది. నాలుగుసార్లు రాజ్యసభకు, ఏడుసార్లు లోక్‌సభకు అద్వానీ ఎన్నికయ్యారు. ఉప ప్రధానితోపాటు హోంమంత్రిలాంటి కీలకమైన మంత్రిత్వ శాఖల బాధ్యతలను అద్వానీ నిర్వర్తించారు.

## విద్యారంగంలో నాణ్యత పెరగాలి

అభివృద్ధికి కావాల్సింది తాత్కాలిక హామీలు కాదని హితవు పలికారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా రాజకీయాలు మారాలని సూచించారు. ప్రజలు స్వయంగా అభివృద్ధి సాధించాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు.

వీవీప్యాట్‌ల కోసం రూ.9వేల కోట్లు ఖర్చు పెట్టి ఏం చేశారని ఈసీని చంద్రబాబు ప్రశ్నించారు. ఈవీఎంలోని ఓట్లు, వీవీప్యాట్ స్లిప్పులు సరిపోలాలన్నారు. ఈవీఎంల్లో లోపాలు వస్తే సరిచేసేందుకు సరైన సిబ్బంది లేకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఉదయం లోపాలు వస్తే మధ్యాహ్నానికి సరిచేసే పరిస్థితి ఉందని చెప్పారు. ఏపీలో సీఈవో కూడా ఓటు వేసేందుకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఎదురైందని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మోదీ హయాంలో స్వతంత్ర దర్యాప్తు సంస్థలు నిర్వీర్యమయ్యాయని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఐటీ, సీబీఐ, ఈడీ వంటి సంస్థలతో దాడులు చేయిస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు.

## తెలంగాణ ఇంటర్ బోర్డు నిర్వాకంతో చెలరేగిన అలజడి

ఇంటర్ బోర్డు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బోర్డు కార్యదర్శి అశోక్ వెల్లడించారు.

నవ్య అనే విద్యార్థినికి 99 మార్కులకు బదులు 0 మార్కులు వేసిన ఇద్దరు అధికారులకు షోకాజ్ జారీచేశామని చెప్పారు. విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి గ్లోబరీనా టెక్నాలజీస్ సంస్థ పనితీరుపై అధ్యయనం చేసి మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలంటూ ఓ కమిటీని నియమించారు. ఫలితాల్లో గందరగోళానికి కారణం ఇంటర్‌బోర్డులో అధికారుల మధ్య విభేదాలే కారణమని ఇంటెలిజెన్స్ వర్గాలు ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. కొందరు అధికారులు గందరగోళం సృష్టిస్తున్నారని పేర్కొన్నట్లు తెలిసింది. ఇంటర్‌బోర్డులో అంతర్గత తగాదాల వల్ల కొందరు అధికారులు ఈ అపోహలు సృష్టించారని విద్యాశాఖ మంత్రి ఆదివారమే వ్యాఖ్యానించడం గమనార్హం. అయితే ఫలితాల్లో జరిగిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే అంతర్గత విభేదాలంటూ ప్రభుత్వం చెబుతోందని కొందరు విమర్శిస్తున్నారు.

*మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి ఏఐఎస్ఎఫ్ యత్నం*

బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడికి ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు యత్నించారు. వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు తమ ఆవేదనను ఇంటర్మీడియట్ బోర్డుకు తెలిపేందుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు మాజీ ఎమ్మెల్సీ ఆచార్య కే నాగేశ్వర్ మద్దతు తెలిపారు. ఫలితాల అవకతవకలపై ఆయన మీడియాతో మాట్లాడుతుండగానే పోలీసులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాకుండా బోర్డు ముట్టడికి ప్రయత్నించిన టీఎన్ఎస్ఎఫ్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు.

***ఇంటర్ రీకౌంటింగ్ ఫీజు చెల్లింపు గడువు పెంపు***

ఇంటర్ ఫలితాల్లో నెలకొన్న గందరగోళంపై నిరసనలు హోరెత్తుతున్న నేపథ్యంలో తెలంగాణ ఇంటర్ బోర్డు దిద్దుబాటు చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా సప్లిమెంటరీ పరీక్షలు, రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకొనేందుకు గడువు పెంచింది. ఈ నెల 27 వరకు ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌తో పాటు టీఎస్ ఆన్‌లైన్ సేవా కేంద్రాల్లో చెల్లించేందుకు ఏర్పాట్లు చేసినట్టు బోర్డు కార్యదర్శి అశోక్ వెల్లడించారు. ఫలితాల్లో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో అధిక సంఖ్యలో విద్యార్థులు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకొనేందుకు ప్రయత్నించడంతో ఫీజు చెల్లింపులో అనేక సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. అయితే, వీటి గడువు ఈ నెల 25తో ముగుస్తున్నందున విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం బోర్డు దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో మరో రెండు రోజులు గడువు పెంచుతూ ఇంటర్ బోర్డు చర్యలు తీసుకుంది. మరోవైపు.. ఇంటర్ ఫలితాల్లో నెలకొన్న గందరగోళంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రి సభ్య కమిటీ నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో సమావేశమైంది.

## ప్రశాంతంగా ముగిసిన మూడో విడత పోలింగ్

ఎన్నికల్లో భారీ సంఖ్యలో ఓటర్లతో పాటు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

౧3గంటల సమయానికి పోలింగ్ శాతాలివీ..

అసోం - 62.13, బిహార్ - 46.94, ఛత్తీస్‌గఢ్ - 55.29, గోవా - 58.39, గుజరాత్ - 50.37, జమ్ము కశ్మీర్ - 10.64, కర్ణాటక - 49.96, కేరళ - 54.91, మహారాష్ట్ర - 44.80, ఒడిశా - 46.29, త్రిపుర - 60.84, ఉత్తర్‌ప్రదేశ్ - 46.99, పశ్చిమ్ బంగ - 67.52, దాద్రానగర్ హవేలి - 56.81, డామన్ డయ్యూ - 54.84.

## గుజరాత్ సర్కార్‌కు సుప్రీం సంచలన ఆదేశం

కలిసి ట్రక్‌లో వెళ్తుండగా అల్లర్ల మూక అడ్డుకుని దాడికి దిగింది. 5 నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారం జరిపారు. బానో రెండేళ్ల కుమార్తెతో పాటు 14 మంది కుటుంబ సభ్యులను అత్యంత కిరాతకంగా హతమార్చారు. గుజరాత్ ప్రభుత్వం బానోకు గతంలో రూ.5 లక్షలు పరిహారం ఇవ్వచూపింది. అయితే ఆ పరిహారం తీసుకునేందుకు ఆమె నిరాకరించారు. తనకు జరిగిన అపార నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అసాధారణ పరిహారం కోరుతూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## ఒకే ఏడాదిలో 22 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు

మే 6 తేదీల్లో రాజస్థాన్‌లో రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. మరోవైపు చౌకీదార్ చోర్ హై అనే పదాన్ని సుప్రీంకోర్టు సైతం ప్రయోగించిందని రాహుల్ గతంలో వ్యాఖ్యానించిన నేపథ్యంలో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై విచారణలో భాగంగా సుప్రీంకోర్టు రాహుల్‌కు మంగళవారం కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. భాజపా ఎంపీ మీనాక్షి లేఖి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు.

# నేటి నుంచి టీచర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం

డాబాగార్డెన్స్: బా బాపు సేవా సంఘం, గాయత్రి డిగ్రీ కళాశాల సంయుక్తంగా ఈ నెల 24 నుంచి రెండు రోజుల పాటు టీచర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు బా బాపు సేవా సంఘం అధ్యక్షురాలు పి. అంతర్వేది, గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థి, ఆంగ్ల అధ్యాపకురాలు, సదస్సు కన్వీనర్ సాయిబాలాలు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. బోధన, అభ్యసన విధానం మరింత మెరుగు పరిచే దిశగా ఈ శిక్షణ కార్యక్రమం నిలుస్తుందన్నారు. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా క్లాస్ రూమ్ మేనేజ్‌మెంట్, టీచింగ్ మెథడాలజీ, లాంగ్వేజ్ ఫర్ ఎఫెక్టివ్ టీచింగ్, టీచింగ్ ఎమోషనల్ ఇంటెలిజెన్స్ తదితర అంశాలపై నిపుణుల ప్రసంగాలు ఉంటాయి అన్నారు. అధ్యాపకులకు బోధనలో సృజనాత్మకత అభ్యసన వేదిక తీర్చిదిద్దే విధానాలను ఈ శిక్షణ లో అందిస్తామన్నారు. శిక్షణ కార్యక్రమంలో విద్య విభాగం పూర్వ ఆచార్యులు, చల్లా కృష్ణ అభిషేక్ తదితరులు వివిధ అంశాలపై అధ్యాపకులకు శిక్షణ తర్ఫీదును అందిస్తారన్నారు. సదస్సును ఐఏఎస్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపల్ ఆచార్య శివప్రసాద్ ప్రారంభిస్తారని వారు పేర్కొన్నారు.

# విద్యార్థులకు మనో వికాస శిక్షణ శిబిరం



విశాఖపట్నం: వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో మే 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 6-30 గం॥ల నుండి 10-30 గంటల వరకు 8 సంవత్సరములనుండి 16 సంవత్సరములు గల విద్యార్థినీ విద్యార్థులకు మనోవికాస శిక్షణ శిబిరమును ఒన్ టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో నిర్వహించనున్నాము. కులమతాలకతీతంగా విద్యార్థినీవిద్యార్థులు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు చెందినవారు పాల్గొనవచ్చు. ఈ మనోవికాస శిక్షణ శిబిరంలో యోగవిద్య, ధ్యానం, శ్రీ విష్ణు సహస్రనామం, గీతా పారాయణం, సంస్కృతభాషతో పరిచయం, మనోవికాసమునకు మార్గములు ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషలలో వక్తృత్వము నేర్పుట, ఆదర్శవంతుల జీవిత కథలు, దేశభక్తి, ఆధ్యాత్మిక సంకీర్తనలు, సుభాషితములు, చిత్రలేఖనం, నైతిక విలువలు, వేదగణితంపై శిక్షణ ఇవ్వబడును. పై మనోవికాస శిక్షణ శిబిరంలో పాల్గొనదలచిన విద్యార్థినీవిద్యార్థులు ఈ నెల 30వ తేదీలోపు నేరుగా శ్రీ గీతా ప్రచార సమితి కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకొనవలెను. మరిన్ని వివరముల కొరకు 9603983272, 9440788809 సెల్ నెంబర్లనందు సంప్రదించగలరు.

# యువత చొరవతో బస్‌సెల్టర్ నిర్మాణం

యలమంచిలి రూరల్: యలమంచిలి మండలంలోని ఏటికొప్పాక గ్రామంలో స్థానిక యువకులు సొంత నిధులతో బస్‌షెల్టర్ నిర్మించారు. ఫలితంగా గ్రామస్థుల కష్టాలు తీరాయి. గ్రామంలో ఇంత కాలం బస్‌షెల్టర్ లేదు. బస్సు, ఆటోలు వచ్చే వరకూ ప్రయాణికులు ఎండలో నుంచునే వారు. వీరి కష్టాలు గుర్తించిన స్థానిక యువకులు పంచాయతీ కార్యాలయం ఎదురుగా సొంత నిధులతో బస్‌షెల్టర్ నిర్మించారు. దీంతో పలువురు అభినందించారు.

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

## మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు



నర్సీపట్నం: మున్సిపాలిటీ నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబు, మున్సిపల్ పారిశుద్య, నీటి విభాగం అధికారులతో సమావేశమయ్యారు. మున్సిపాలిటీలో ఈ వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పెదబొడ్డేపల్లిలో జరగనున్న మరిడిమాంబ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు సత్యసాయి 8వ ఆరాధన మహోత్సవం

డాబాగార్డెన్స్: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఎనిమిదవ ఆరాధన మహోత్సవం సందర్భంగా ఈనెల 24న ఎంవిపి కాలనీలోని శ్రీ సత్య సాయి విద్య విహార్ హైస్కూల్ ప్రాంగణంలో గల శ్రీ సత్య సాయి మందిరంలో సత్యసాయి సేవా సంస్థ మీడియా సమన్వయకర్త ద్వారం స్వామి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అనేక ఆధ్యాత్మిక సేవా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఆ రోజున తెల్లవారు జామున ఓంకారం, సుప్రభాతం అనంతరం నగర సంకీర్తన సిటీ సేవాసమితి భజన బృందం వారిచే నిర్వహించాలని అన్నారు. రుద్రాభిషేకం, అనంతరం భక్తుల సామూహిక శ్రీ సత్య సాయి సహస్ర నామ లక్ష పుష్పార్చన, శ్రీ సత్య సాయి గాయత్రి విశ్వ శాంతి హోమం, అనంతరం పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం నిరుపేదలకు మహా నారాయణ సేవ (భోజన ప్రసాదం) అందజేస్తామన్నారు. భక్తులకు ప్రసాద వితరణ ఉంటుందన్నారు. సాయంత్రం వేద పఠనం, అష్టోత్తరం, సిటీ సేవాసమితి భజన బృందం నామ సంకీర్తన నిర్వహిస్తామన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య సందేశం వీడియో ద్వారా ప్రదర్శించబడుతుంది అన్నారు. అనంతరం పుట్టపర్తి ప్రశాంతి నిలయానికి చెందిన ప్రముఖ గాయకులు సంగీతం నిర్వహిస్తామన్నారు. అనంతరం మహామంగళహారతితో కార్యక్రమం ముగుస్తుందని, భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా ఆయన కోరారు.

# కార్టూన్ ప్రదర్శనకు చమ్మచింత ఉపాధ్యాయుని ఎంపిక



నాతవరం: హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏప్రిల్ 24 నుండి 28 వరకు జరగనున్న తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ కార్టూనిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి తెలుగు కార్టూన్ల ప్రదర్శన ప్రతిష్టాత్మక ఐసిసిఆర్ ఆర్ట్ గాలరీకి కార్టూన్ కూడా ఎంపిక చేయబడి ప్రదర్శించనున్నారని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, చమ్మచింత ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుడు, కార్టూనిస్ట్ అంబటి చంటిబాబు తెలిపారు. పిచ్చుకను రక్షించుకుందాం అని ప్రచారం చేస్తున్న తమ కుమారునితో, పిచ్చుకతో పాటు తమను కూడా రక్షించుకోమని దీనంగా వేడుకుంటున్న అతని తల్లిదండ్రులను కార్టూన్ రూపంలో మాష్టారు చిత్రించారు. ప్రదర్శనకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ తెలుగు కార్టూనిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గంటున్నారని, వారి సందేశాత్మక, హాస్యభరిత కార్టూనులు ప్రదర్శనలో ఉంచనున్నారని, ఇది చాలా ఆనందదాయకమని ఆయన తెలిపారు.

# టవర్ ఏర్పాటు కాకపోవడంతో గ్రామస్థుల ఆవేదన

కొయ్యూరు: బాలారంలో బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మిస్తామని చెప్పిన అధికారులు తర్వాత చేతులెత్తేయడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ సేవలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు చెప్పారు. సుమారు పది గ్రామాలకు బాలారం కేంద్రంగా ఉంది.

ఈ ప్రాంతంలో ఏ నెట్ వర్కు లేదు. కిందటి సంవత్సరం బిఎస్ఎన్ఎల్ అధికారులు కోరిన మేరకు పంచాయతీ భవనం సమీపంలో ఉన్న స్థలాన్ని టవర్ ఏర్పాటుకు ఇచ్చేందుకు పంచాయతీలో తీర్మానం కూడా చేశారు. అయితే టవర్ ఏర్పాటుపై ఉన్నతాధికారులు స్పందించడం లేదని విశాఖలో బిఎస్ఎన్ఎల్ అధికారులు ఇప్పుడు చెబుతుండటంతో గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాను నాలుగైదు సార్లు విశాఖపట్నంలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో అధికారులను కలిసి టవర్ మంజూరు చేయాలని కోరానని, అయితే టవర్ నిర్మాణం అసాధ్యమని ఇప్పుడు చెప్పడం సబబు కాదని స్థానిక వైసిపి నాయకులు మామిడి రమణ అన్నారు.

ఉన్నతాధికారులు స్పందించి టవర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఏపి మోడల్ స్కూల్‌కు 14 మంది ఎంపిక

## స్కూల్ కరస్పాండెంట్ వై.సత్యనారాయణ హెచ్‌ఎం వై.సత్తిబాబు

రావికమతం: మండలంలోని తోటకూరపాలెం సిద్దార్థ యుపి స్కూల్‌కు చెందిన 14 మంది విద్యార్థులు మెరుగైన ర్యాంకులు సాధించి మరుపాకలోని ఏపి మోడల్ స్కూల్లో ఆరో తరగతిలో చేరేందుకు అర్హత సాధించారు.

మార్చి 31న నిర్వహించిన ఈ అర్హత పరీక్షను మండల వ్యాప్తంగా 514 మందికి పైగా విద్యార్థులు రాశారు. తోటకూరపాలెం సిద్దార్థ యుపి స్కూల్‌కు చెందిన పి.ప్రసన్న, పి.దివ్య, జి.బాలాజీ, ఎం.నీలాగణేష్, ఎం.సాయికిరణ్, ఆర్.హేమ, పి.దివాకర్, కె.గణేష్, సిహెచ్.డిన్ను, పి.కావ్య, ఎల్.ప్రసాద్, సిహెచ్.భావ్య, ఎల్.గంగాభవానీ, ఎం.గౌరీశంకర్‌లు ఎంపికయ్యారన్నారు.

వీరిలో పి.ప్రసన్న, పి.దివ్యలు ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించారని స్కూల్ కరస్పాండెంట్ వై.సత్యనారాయణ, హెచ్‌ఎం వై.సత్తిబాబు తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

# కాణిపాక వినాయకుని దర్శించుకున్న అయ్యన్న దంపతులు



నర్సీపట్నం: కాణిపాక వినాయకుడిని మంత్రి అయ్యన్నపాత్రుడు దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న తనయుడు విజయ్, ఎమ్మెల్యే వెలగపూడి దంపతులు, కార్పొరేటర్ పట్టాభి దంపతులు కూడా ఉన్నారు.

# నేటి నుంచి మరిడిమాంబ జాతర

నర్సీపట్నం: మున్సిపాలిటీ పరిధిలోని పెదబొడ్డేపల్లిలో ఈ నెల 24, 25 తేదీల్లో మరిడిమాంబ జాతర నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం పెద్దజాగారం, గురువారం అమ్మవారి పండుగ జరుగుతాయని వివరించారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, చివరి రోజు సాయంత్రం అమ్మవారి గుడి వద్ద భారీ ఎత్తున బాణసంచా కాల్చనున్నట్టు పేర్కొన్నారు. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ పండుగకు పెదబొడ్డేపల్లి చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజానీకం హాజరు కానున్న నేపధ్యంలో భారీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కొత్త కంప్యూటర్లు

యలమంచిలి రూరల్: యలమంచిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కొత్త కంప్యూటర్లు, ప్రింటర్లు వచ్చాయి. దీంతో చాలా కాలంగా పాతవాటితో కుస్తీ పడుతున్న సిబ్బంది కష్టాలు తీరనున్నాయి. ఈ కార్యాలయాలకు ఒక ప్రైవేటు సంస్థ కంప్యూటర్లు సరఫరా చేస్తుంది.

వీటి నిర్వహణ బాధ్యతా ఆ సంస్థే చూసుకుంటుంది. ఐదేళ్లకోసారి వీటిని మార్చి కొత్తవి ఇస్తారు. అయితే ఈ విడత ఎనిమిది సంవత్సరాలు గడిచినా వీటిని మార్చలేదు. తరచూ ఇవి మరమ్మత్తులకు గురయ్యేవి. ఇప్పుడు కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కంప్యూటర్లు అవసరం. కార్యాలయంలో పనులకు అంతరాయం ఏర్పడుతోందని తరచూ ఫిర్యాదులు రావడంతో ఎట్టకేలకు వీటిని మార్చే పనులు ప్రారంభించారు. కొత్త కంప్యూటర్లు పూర్తిస్థాయిలో కార్యాలయానికి చేరాయి. దీంతో పనులు వేగవంతం కానున్నాయి.

# చట్టాలపై అవగాహన అవసరం

గొలుగొండ: ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మ సూచించారు. సోమవారం రాత్రి కొమిర గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్ధాలను వివరించారు.

పిల్లలను బాగా చదివించి వారు స్థిరపడ్డాకే వివాహం చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లలకు ఉన్నత చదువులు తప్పనిసరి అన్నారు.

అలాగే ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యే వరకు బెట్టింగులు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఉత్తీర్ణత కాని విద్యార్థులు 24లోగా ఫీజు చెల్లించాలి

రోలుగుంట: మొదటి సంవత్సరం ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కానీ విద్యార్థులు ఈ నెల 24లోగా ఫీజు చెల్లించాలని స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆయా సబ్జెక్టులలో ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు ఈ నెల 26 నుంచి ప్రత్యేక అదనపు తరగతులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా ఎకనామిక్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, కామర్స్ సబ్జెక్టులలో రోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకూ ఈ తరగతులు ఉంటాయని, వాటిని విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# బుధవారం నాటికి జోన్ -1కు త్రాగునీరు సరఫరా కావాలి

విశాఖపట్నం : బుధవారం నాటికి జోన్-1 కు త్రాగునీరు సరఫరా కావాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. టి.యస్.ఆర్ కాంప్లెక్స్ నీటి పంపింగ్ కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. ఏలేరు కెనాల్‌కు గండిపడడం వలన నగరంలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులెదురైనట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలో రెండవ, మూడవ జోన్లకు త్రాగునీరు పునరుద్ధరించినది లేనిది అడిగి తెలుసుకొన్నారు. సాధారణ సరఫరా జరుగుతోందని అరగంట నుండి గంట వరకు నీటిసరఫరా చేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు త్రాగునీటిసరఫరాలో లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. పంపింగ్ చేసి అన్ని రిజర్వాయర్లను నింపాలని పేర్కొన్నారు. నీరు అందుబాటు బట్టి ట్యాంకర్లకు సరఫరా చేయాలని కోరారు. నీరు వృధాకాకుండా చూడాలని పేర్కొన్నారుఈ బుధవారం నాటికి జోన్-1 మధురవాడ ప్రాంతానికి త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. క్రమశిక్షణతో త్రాగనీటి ట్యాంకర్లను పొందాలని, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తోలుత డిడిలు ప్రకారం ట్యాంకర్లు, ఆటోలకు త్రాగునీటి సరఫరా చేస్తున్నది పరిశీలించారు. వరుసక్రమంలో నీటిని పొందాలని పేర్కొన్నారు. యస్.ఇ రాజారావును ఏలేరు కెనాల్ గండి పూడ్చివేతపై ప్రశ్నించారు. అదేవిధంగా వాటర్ సప్లయి ఇఇ కేశవరెడ్డి, మహేష్, డి.ఇ శ్రీనివాస్, ఏ.ఇ కుమార్‌రాజులకు త్రాగునీటి సరఫరాలో లోపం లేకుండా టి.యస్‌ఈఆర్ కాంప్లెక్స్‌లో వరుసక్రమంలో పంపిణి చేయాలని పేరోన్నారు. త్రాగునీటిసరఫరాలో లోపం గురించి ప్రజలు అడుగగా కమిషనర్ సర్దిచెప్పి పంపించారు.

# జోన్-1 కార్యాలయం వద్ద చిరు వ్యాపారుల ఆందోళన



మధురవాడ : మహావిశాఖ 5 వార్డ్ పరిధి మధురవాడ జంక్షన్ నుంచి స్వతంత్రనగర్ వరకు రహదారికి ఇరువైపులా ఉన్న చిరు దుకాణాలను తోపుడు బల్లును మంగళవారం జీవీఎంసీ జోన్-1 టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బందితో కలిసి మొత్తం తొలగించటంతో కాసింత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది గత 30 ఏళ్లగా ఎవ్వరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా వ్యాపారం చేసుకొంటున్న చిరు దుకాణాలను తొలగించడంతో వ్యాపారాలు ఆందోళనకు దిగారు, అనంతరం సిపిఎం జోన్ కార్యదర్శి డి అప్పలరాజు ఆధ్వర్యంలో జోనల్ కమీషనర్ దుర్గ ప్రసాద్ ను కలిసి వినతి పత్రం అందించారు ఇకపై ట్రాఫిక్కు ఎటువంటి ఇబ్బంది కలిగించమని వ్యాపారాలు హామీ ఇవ్వడంతో జోనల్ కమీషనర్ సానుకూలంగా స్పందించడంతో వ్యాపారాలు హర్షం వ్యక్తం చేసారు.

# గీతం అధ్యాపకురాలికి ఎడిన్‌బర్గ్ ఫెలోషిప్



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ సెంటర్ ఫర్ లాంగ్వేజస్ అధ్యాపకురాలు డాక్టర్ రోజెట్టా జోసఫ్ కు యు.కే లోని స్కాట్‌ల్యాండ్ లో గల ప్రఖ్యాత ఎడిన్ బర్గ్ విశ్వవిద్యాలయం విజిటింగ్ రీసెర్చ్ ఫెలోషిప్ లభించింది.ఎడిన్ బర్గ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ లో డాక్టర్ రోజెట్టా పరిశోధనలు జరపనున్నారు.ఈ సందర్భంగా గీతం ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, డాక్టర్ నళినీ అభినంధించారు.

# పలు గ్రామాల్లో పరదేశమ్మతల్లి పండుగ

రావికమతం: తోటకూరపాలెం, పోతలూరు గ్రామాల్లో మంగళవారం పరదేశమ్మతల్లి పండుగను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామాల్లో భారీ విద్యుత్ అలంకరణలు, సెట్టింగులు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయాలు కిటకిటలాడాయి. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# మన బడికి పోదాం విజయవంతం చేయాలి

కొయ్యూరు: మన బడికి పోదాం కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఎంఇఒ బోడంనాయుడు కోరారు. కొయ్యూరు ఉపాధ్యాయులతో ఈ మేరకు ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంఇఒ నాయుడు మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు ఉపాధ్యాయులు గ్రామాలకు వెళ్లి డ్రాపౌట్లను గుర్తించాలని చెప్పారు. వారి జాబితాను సిద్ధం చేసి తిరిగి పాఠశాలలు ప్రారంభించిన తరువాత చేర్పించాలని సూచించారు.

# గ్రంథాలయం ప్రారంభం

డాబాగార్డెన్స్: నగరంలో లాసన్స్ బే కాలనీలో ఉన్న శ్రీ శాంతి గురుకుల ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో మంగళవారం గ్రంథాలయాన్ని ప్రారంభించారు.బేసిక్ రీసెర్చ్ ఎడ్యుకేషనల్ అండ్ డవలప్మెంట్ సొసైటీ నిర్వహణలో ఎన్ఎస్టిఎల్ సైంటిస్ట్ మేడసాని మధుసూదనరావు, కరుణకుమారి ల సహకారంతో ఈ గ్రంథాలయాన్ని పాఠశాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ డివిఆర్ ఆంజనేయులు తెలిపారు. పుస్తక భాండాగారం మైన గ్రంథాలయాన్ని తమ పాఠశాలలో ప్రారంభించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రేడ్స్ సొసైటీ చిల్డ్రన్ లైబ్రరీ ద్వారా భారతదేశ వ్యాప్తంగా 1800కు పైగా గ్రంథాలయాలను పాఠశాలల్లో ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. సుమారు ఈ పాఠశాలల్లో ఎన్ఎస్టిఎల్ సైంటిస్టులు మాడసాని మధుసూధన్ రావు కరుణ కుమారి లో నలభైవేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వివిధ పుస్తకాలను అందుబాటులో తీసుకొచ్చారని చెప్పారు సుమారు ఈ గ్రంథాలయంలో నాలుగొందల ఆపై పుస్తకాలు ఉన్నాయని జీవిత చరిత్రలు ఆధ్యాత్మికం సైన్స్,మ్యాచ్ చరిత్ర తదితర సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. ఇటువంటి గ్రంథాలయాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఇటువంటి ఆశ్రమాల్లో మరిన్ని గ్రంథాలయాలు ఏర్పాట్లు చేయాలని కోరారు .

# విజయభాను
## సంపాదకీయం

### విద్వేష బాంబులు

ఇటీవలి వరకు అంతర్యుద్ధంతో అతలాకుతలమైన శ్రీలంకలో అంతలోనే మళ్ళీ విద్వేష బాంబు పేలుళ్ళు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఆదివారం క్రైస్తవుల పర్వదినమైన ఈస్టర్ నాడు శ్రీలంకలోని చర్చిలు, హోటళ్ళలో బాంబు పేలుళ్ళకు దాదాపు మూడు వందల మంది బలయ్యారు. దాదాపు ఐదు వందల మంది గాయపడ్డారు. ఉగ్రవాద ఆత్మాహుతి దళాలు క్రైస్తవులను లక్ష్యంగా చేసుకొని ఈ పేలుళ్ళకు పాల్పడ్డాయి. స్థానికంగా ఇస్లామిక్ తీవ్రవాద భావజాలాన్ని అనుసరిస్తున్న నేషనల్ తౌహీత్ జమాత్ (ఎన్‌టీజే) ఈ ఉగ్రవాద చర్యకు పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. అయితే ఈ దాడుల వెనుక అల్ కాయిదా, ఐఎస్ వంటి అంతర్జాతీయ సంస్థల హస్తం ఉంటుందని కూడా అనుకుంటున్నారు. శ్రీలంకకు కొంత సమీపంగా ఉన్న మాల్దీవ్స్‌లోని యువతను ఉగ్రవాదంవైపు మలిపే ప్రయత్నాలు కొంతకాలంగా సాగుతున్నాయని భద్రతా నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ శ్రీలంకలో ఉగ్రవాదం పంజా విసురుతుందనేది ఊహించని విషయం. ఈ విషయమై హెచ్చరికలు వచ్చినా ప్రభుత్వం ఉదాసీనంగానే వ్యవహరించింది. 1983 నుంచి 2009 వరకు శ్రీలంక ప్రభుత్వానికి తమిళ తిరుగుబాటు దారులకు మధ్య సాగిన భీకర సుదీర్ఘ పోరాటంలో దాదాపు లక్ష మంది మరణించారు. ప్రభు త్వం సింహళ భాషకు, బౌద్ధానికి ప్రాధాన్యం ఇవ్వడం అల్ప సంఖ్యాకవర్గాల వేర్పాటువాద పోరాటానికి దారితీసింది. ఈ బాధాకర అనుభవాల నేపథ్యం మళ్ళీ జాతుల వైరం పెచ్చరిల్లుతుందన్న ఆందోళనను కలిగిస్తున్నది. మత విద్వేషాలు సృష్టించి దేశాలను అస్థిరత్వం చేసే ఈ కుట్రల పట్ల మెజారిటీ మతస్థులే కాదు, మైనారిటీ యువత కూడా జాగ్రత్తగా ఉండాలె. ఒక మతంలో ఉగ్రవాదం మరో మతస్థులను రెచ్చగొడుతుంది. ఈ కుట్రలో అందరూ బాధితులుగానే మిగిలిపోతారు. శ్రీలంకలోని ముస్లిం మతాన్ని అనుసరిస్తున్న సామాజికవర్గాలకు తమిళనాడులోని అదే వర్గానికి చెందిన వారికి సంబంధాలున్నాయి. పశ్చిమాసియా, దక్షిణాసియా, తూర్పు ఆసియా పరిణామాలను అన్నింటినీ గమనిస్తూ భారత్ అప్రమత్తంగా ఉండాలె. మెజారిటీ మతస్తులలో అభద్రతా భావాన్ని ప్రేరేపించి, అల్ప సంఖ్యావర్గాల మీదికి ఉసిగొలిపితే పరిణామాలు ఎట్లా ఉంటాయో శ్రీలంకకు గతంలో తమిళ జాతి విషయంలో చేదు జ్ఞాపకాలు ఉన్నాయి. కానీ మళ్ళీ అదే తప్పిదం ముస్లిం సమాజం పట్ల జరుగకుండా జాగ్రత్తపడవలసింది. ఏ మతమూ హింసను ప్రబోధించదు. కానీ మతాల పేర ఉగ్రవాదం, విద్వేష దాడులు సాగుతున్నాయి. ఒకసారి ఈ విద్వేషాలు ప్రబలితే సమాజం చీలిపోయి, ఛిన్నాభిన్నమవుతుం ది. దేశం ఆర్థికంగా నష్టపోతుంది. అంతర్జాతీ యశక్తులు సాగించే ఈ కుట్రలనుంచి కాపాడుకోవడం ఒక ప్రభుత్వంతోనే సాధ్యం కాదు. సమాజంలోని విద్యావంతులకు కూడా ఈ స్పృహ ఉండాలె. కొన్నేండ్లుగా బౌద్ధ మతం పేరుతో బోడు బాల సేన అనే ఉన్మాద సంస్థ ఏర్పడ్డది. ముస్లిం మతస్తులు తమ జనాభాను పెంచుకొని శ్రీలంక ద్వీపాన్ని మొత్తం ఆక్రమిస్తారని, బౌద్ధ మతం, సింహళ సంస్కృతి ప్రమాదంలో పడ్డాయని ప్రచారం సాగిస్తున్న ది. వాట్సాప్ మొదలుకొని సోషల్ మీడియా లో ఈ మతవాదులు ఇష్టారీతిన అబద్ధాలు, రెచ్చగొట్టే ప్రచారాలు సాగిస్తున్నారు. ముస్లిం హోటళ్ళలో సింహళులను నపుంసకులను చేసే మాత్రలు కలుపుతున్నారనే పుకార్లు కూడా వ్యాపించాయి. అయినా ప్రభుత్వం వీరిని కట్టడి చేయ లేదు. దీంతో రెండు మతాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. చిన్న ఘటనలు మతకలహాలుగా మారాయి. 2014 జూన్‌లో దేశ నైరుతి ప్రాంతంలోని కాలుతర జిల్లాలో ముస్లింల ఇండ్లపై వ్యాపార సంస్థలపై దాడులు సాగాయి. నలుగురు మరణించగా, ఎనభైమంది గాయపడ్డారు. ఇవి మత కలహాలుగా మారి ఎనిమిది వేల మంది ముస్లింలు, రెండు వేల మంది సింహళులు నిరాశ్రయులయ్యారు. గత ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి పది వరకు ముస్లిం ప్రజలపై, మసీదులపై, వ్యాపార సంస్థలపై దాడులు సాగాయి. ఆంతరంగికంగానే కాకుండా, అంతర్జాతీయ పరిణామాలు శ్రీలంకలో ఉద్రిక్తతలకు దారితీశాయి. మయన్మార్‌లోని బౌద్ధ మత తీవ్రవాది ఆషిన్ విరాతు రోహింగ్యాలపై దాడులకు పురికొల్పాడు. ఈ తీవ్రవాద ఉద్యమంతో శ్రీలంకలోని బోడు బాల సేనకు సంబంధాలు ఉన్నాయి. థాయిలాండ్‌లో కూడా బౌద్ధ- ముస్లిం ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. మలేషియాలో కూడా ఈ రెండు మతాల మధ్య ఉద్రిక్తతలు ఉన్నాయి. తూర్పు ఆసియాలో బౌద్ధ- ముస్లిం వైరుధ్యం పెంచడానికి సాగే అంతర్జాతీయ పన్నాగం ప్రభావం శ్రీలంక మీద పడ్డది. శ్రీలంకలో బౌద్ధమే కాదు, ముస్లిం మతంలోనూ తీవ్రవాద ధోరణులు పెంచడం ఈ కుట్రలో భాగమే. సూఫీ ఇస్లాం స్థానం తీవ్రవాద భావజాలం చోటు చేసుకుంటున్నది.

# నేటి నుండి క్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్



విశాఖపట్నం: వేసవి సెలవుల్లో విశాఖ వాసుల్ని అలరించేందుకు హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఈనెల 24వతేదీ నుండి ప్రారంభించి 60రోజులు పాటు వుంటుందని నిర్వాహకులు రాజారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ ప్రధాన ద్వారంగా ఈ ఏడాది ప్రత్యేకంగా లండన్ బ్రిడ్జిని రూపొందించామని అన్నారు. 100కి పైగా స్టాళ్లతో ఏర్పాటు చేయబడిన పార్కింగ్ స్థలం కూడా ఉచితంగా ఏర్పాటు చేశామని అన్నారు. హ్యాండ్లూమ్ అండ్ క్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ ఇంజన్‌ను బుధవారం సాయంత్రం ఏయూ విసి రిజిస్ట్రార్లు చేతుల మీదుగా ప్రారంభంకానున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, మౌలాన, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పెట్టుబడిలేని వ్యవసాయం మేలు

## : రాష్ట్ర వ్యవసాయ ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్



విజయనగరం: పెట్టుబడిలేని సహజసిద్ధమై వ్యవసాయమే మేలని అందుకు రైతులను చైతన్య పరిచేందుకు వ్యవసాయ సిబ్బంది కార్యోన్ముఖులు కావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆనంద గజపతి ఆడిటోరియంలో ఖరీఫ్ సీజన్‌లో అమలుచేసే వివిధ పథకాలకు సంబంధించి జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో వ్యవసాయం లాభదాయకంగా మారే స్థితికి క్షేత్రస్థాయిలోసిబ్బంది పనిచేసి తీసుకురావాలన్నారు. రైతులకు ఆశాజనకంగా సానుకూల దృక్పథంతో ఎప్పలికప్పుడు ఆధునిక పోకడలపై అవగాహన కల్పిం చేందుకు సిబ్బంది సంసిద్ధులు కావాలని అన్నారు. సాగు అంతర్‌పంటలతో మెరుగైన ఆదాయం, సాంకేతికతను అందిపుచ్చుకోవడం అంశాలపై అవగాహన కల్పించా లన్నారు. వాతావరణంలో కార్బండయాక్సైడ్ పెరుగు తోందని, 1950లో అమెరికాలో వాతావరణంలో పెరిగిన కార్బండయాక్సైడ్‌ని శాస్త్రవేత్తలు పరిశోధించారుని అప్పుడు 325 పి.పి.ఎం ఉండగా 414 పి.పి.ఎం కు ఇప్పుడు చేరిందని తెలిపారు. 90 పి.పి.ఎం పెరగడం వల్ల ప్రకృతికి పెనుముప్పు వాటిల్లే ప్రమాదం వుందని దీనిని ఎదుర్కునేందుకు పచ్చదనం ఒక్కటే మార్గమన్నారు. వ్యవసాయంపై ఆధారపడ్డ కూలీలు, మధ్య, సన్న, చిన్నకారు రైతులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు వ్యవసాయంపై దృష్టిపెట్టాలని సూచించారు. అవసరమైన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. రానున్న 12 ఏళ్ళల్లో ఉత్తమఫలితాల సాధనకు ప్రయత్నించాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే ముప్పును ఎదుర్కొనే వ్యవసాయ దిగుబడులుపెంచే దిశగా పురోగమించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో 62 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, సాంకేతిక పరిజ్ఞానం సాగుకు ఎంతో అవసరమని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకి ప్రపంచస్థాయి సమ్మిట్‌లు జరుగుతాయని వ్యవసాయంపై విశాఖలోగ్లోబల్ సమ్మిట్ విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ నేతృత్వంలో జరగడం విశేషమన్నారు. ప్యారిస్‌లోజిల్లా ఖ్యాతిని జిల్లా ఖ్యాతిని నిలబెట్టారని కొనియాడారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ రానున్న సీజన్‌లో ఉపాధి హామీ పథకం నిధుల్లో 50 శాతం వ్యవసాయానికి కేటాయించనున్నామని తెలిపారు. విద్యా, వైద్యం లాగే ప్రాముఖ్యత కల్పిస్తామన్నారు. 250కోట్ల నుంచి 300 రూపాయల వరకు ఎన్.ఆర్.జి.ఎస్. నిధులు ఖర్చు అవుతున్నాయని ఆ నిధుల్లో 50 శాతం వ్యవసాయానికి కేటాయిస్తామన్నారు. జలశ్రీ ద్వారా 10 వేల ఎకరాలు ఆయకట్టు ల్యోంగా నిర్ధేశించుకున్నామని తెలిపారు. జిల్లాను ఆదర్శవంతంగాతీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు మహిళలు ద్వారా అమ్మేస్థాయికి ఎదిగేమన్నారు. ఇరిగేషన్, ఎన్‌ఆర్‌జిఎస్, ఇతర శాఖల సమన్వయంతో ఫలితాలు వస్తున్నాయన్నారు. జిల్లాలో కొండబారిడ గ్రామంలో శతశాతం పెట్టుబడి లేని సహజ సిద్ధమై వ్యవసాయ ఉత్పత్తుల గ్రామంగానిలవడం ముదావహం అన్నారు. వ్యవసాయశాఖ కమీషనర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి సాంకేతిక అవసరమని, దానిపట్ల అశ్రద్ధ వహించకూడదని హితవు పలికారు.

కడప జిల్లాఓ పంటలు పండించేదుకు అవకాశం లేని పరిస్థితుల్లో 120 కోట్ల రూపాయలతో రైతులకు అందించామన్నారు. మొక్కజొన్నలో కత్తెరపురుగు నివారణలో వ్యవసాయ శాఖ విజయం సాధించిందని తెలిపారు. ఈ సమావేశంలో జె.సి. జె.సీతారామారావు, జిల్లా వ్యవసాయ శాఖ జె.డి.చంద్రనాయక్, వ్యవసాయ శాఖ కమీషనరేట్ సిబ్బంది, అభ్యుదయరైతులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమకాలీనం

### శ్రమయే దైవం

పల్లె, పేటలు మనవే...
ఏరు, దుక్కులు వనదే...
ఏమిరో... శ్రమించు నోళ్ళు;
పనులకు పోంద్రో...
కాడెద్దులుతోను
గరువును దున్ని
నాగలి పట్టి
సాలును పూసి
పారిన ఏరుకు గూడ
తారెలు తవ్వి తోవ
మీ చెమటే... జలము
మీ శ్రమయే... ఘనము
శ్రమతో కార్మిక-చలి చలి గున్న
శ్రమతో ధార్మిక-మండే యెండలు వున్న
ఎత్తిన బంగీ-దించిన బంగీ
ఓర్మితో శ్రమలే...
కార్ఖాన పనులే...
నలుదిక్కులులోను
నలుమూలలులోను,
శ్రమ పావనమే - కనిపిస్తుంది
ప్రపంచానికే-శ్రమయే మేలనిపిస్తుంది

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

మాసం : చైత్ర ; తిథి :పంచమి ప.1.37; మూల రా.8.31; రా.వ.6.51ల 8.30. | బుధవారం 24 -04 -2019

**మేషం:** ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **వృషభం :** ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యోగులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది. **మిథునం :** చిన్న తరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. **కర్కాటకం :** ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం. **సింహం :** మొండి బాకా యిలు వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. **కన్య :** నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అను కూలిస్తాయి. **తుల :** దూర ప్రయా ణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారా లలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు. **వృశ్చికం :** విద్యా ర్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభి వృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి. **ధనుస్సు :** వాహనం నడుపు నపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయకులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి. **మకరం :** సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యో గులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునః ప్రారం భించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **కుంభం :** కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా ఆలోచన చేస్తారు. **మీనం :** కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణా నిలదొక్కుకుంటారు. ప్రముఖులతో ముఖ్య వ్యవహారంపై సంప్రది ంపులు జరుపుతారు. రుణ యత్నాల్లో ఆటంకాలు తొలగిపోతాయి. రావలసిన ధనం చేతికందుతుంది. గృహంలో దైవ కార్యక్రమాలుచేయుట వంటి శుభ పరి ణామాలు ఎదుర్కుంటారు. స్త్రీలకు పనిభారం అధికం. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందో ళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

## సంకీర్తన

# అదే సుబ్రహ్మణ్యస్వామి మహిమ!



భక్తుల కోరికలను నెరవేర్చడం కోసం సుబ్రహ్మణ్య స్వామి వివిధ ప్రదేశాల్లో అవతరించాడు. అలాంటి విశిష్టమైన క్షేత్రాల్లో ఒకటి అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం 'కోటంక' గ్రామంలో దర్శనమిస్తుంది. ఇక్కడి సుబ్రహ్మణ్య స్వామి మహి మాన్వితుడని భక్తులు విశ్వసిస్తుంటారు. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడనీ .. పూర్వం స్వామి సర్ప రూపంలో మహర్షులకు దర్శనమిస్తూ వుండేవాడని చెబుతుంటారు.

ఇక్కడ స్వామివారి సన్నిధిలో పాతాళగంగ వుంది. ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఇందులోని నీటి ధార తగ్గకపోవడం విశేషంగా చెప్పుకుంటూ వుంటారు. ఇది స్వామివారి మహిమగా విశ్వసిస్తూ వుంటారు. ఈ నీటిని స్వామివారి అభిషేకానికి ఉపయోగిస్తారు. పాతాళ గంగలోని నీటిని తీర్థంగా స్వీకరించడానికి భక్తులు మరింత ఆసక్తిని చూపుతారు.

ఈ నీటిని తీర్థంగా స్వీకరించడం వలన, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుముఖం పడతాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు. వివాహం విషయంలోను .. సంతాన భాగ్యం విషయంలోను ఆలస్యమవుతున్నప్పుడు, ఈ స్వామిని దర్శించుకుని మనసులో మాట చెప్పుకుంటే ఆ కోరిక నెరవేరుతుందని అంటారు. ఈ క్షేత్రంలో అడుగుపెట్టడం వలన సమస్త దోషాలు తొలగిపోతాయనీ, పుణ్యఫలాలు చేకూరతాయని చెబుతారు. విశేషమైన పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఎక్కువగా వుంటుంది. ఆహ్లాదకరమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుంది.

## శివలింగారాధన ఫలితం!

పరమశివుడు లింగరూపంలో ఆవిర్భవించి, భక్తులచే పూజాభిషేకాలు అందుకుంటున్నాడు. శివలింగారాధన వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. బంగారం .. వెండి వంటి లోహపదార్థాలతో తయారు చేయబడిన శివలింగాలను, బాణలింగం .. స్ఫటిక లింగం వంటి వాటితో రూపొందించబడిన శివలింగాలను పూజించడంవలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని చెప్పబడుతోంది. మట్టితోను .. వెన్నతోను .. పిండితోను ఇలా వివిధ రకాల పదార్థాలతో తయారుచేయబడిన శివ లింగాలను ఆరాధించడం వలన, పుణ్య రాశి పెరుగుతుంది. మనసులోని కోరికలను బట్టి ఆయా శివలింగ రూపా లను పూజించవలసి వుంటుంది. సాధా రణంగా చాలామంది ఆరోగ్యాన్ని .. ఐశ్వ ర్యాన్ని కోరుకోవడం జరుగుతూ వుంటుంది. ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి ఐశ్వర్యం .. ఆరోగ్యం రెండూ అవసరమే. అందువలన వాటిని కోరుకోవడం జరుగుతూ వుంటుంది.'పటిక బెల్లం'తో తయారు చేయబడిన శివలింగాన్ని పూజించడం వలన, ఆరోగ్యం కలుగుతుందని చెప్పబడుతోంది. ఇక ఐశ్వర్యాన్ని కోరుకునేవారు 'కపిల గోవు' పేడతో చేసిన శివలింగాన్ని ఆరాధించవలసి ఉంటుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ శివలింగాలను పూజించడం వలన, ఆశించిన ఫలితం తప్పక లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

ప్లాట్లు అమ్మకంనకు గలవు

సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

## వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయాలి

### పరవాడ విద్యాశాఖాధికారి ఎమ్.సునీత



పరవాడ: ప్రభుత్వ ఆదేశాలు మేరకు పరవాడ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడముతో వేసవి సెలవుల్లో కూడా మండలములో గల అన్ని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయడము జరగుతుందని మండల విద్యా శాఖాధికారి ఎమ్.సునీత తెలిపారు. పాఠశాల పని దినములో ఏదైతే మెనూ అమలు చేస్తున్నామో అదే మెనూ అమలుచేస్తామని చెప్పారు. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు హాజరై భోజనం చేసే విధంగా రోజుకో ఒక ఉపాధ్యాయుడ్ని పర్యవేక్షణకు నియమిస్తామని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు పంపించి ఈ అవకాశాన్ని సద్విని యోగము చేసు కోవాలని ఎమ్.ఇ.ఒ.సునీత కోరారు.

## అంధుల బాల బాలికలకు భోజనాలు ఏర్పాటు



భీమునిపట్నం : తగరపువలస వుయ్ కేర్ యు కుటుంబ సభ్యులు సి.హెచ్. శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా భీమిలి మండలం మంగమారి పేటలో వున్న చిన్నజీయర్ స్వామి వారి వారిజ అంధుల బాల బాలికలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వుయ్ కేర్ యు సంస్థ ఇన్చార్జ్ వెంపాడ. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అనాదలను ఆదుకోవడం లో నే నిజ మైన సంతోషం వుంటాదని, ప్రతీ ఏడాది ఎవరిదో ఒకరిది పుట్టిన రోజులు వస్తుంటాయని అయితే అదే రోజు అనాదలకు భోజనం పెట్టడం ఆనందంగా ఉంటాదని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏలూరి రాంబాబు, వుయ్ కేర్ యు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అనధికార కట్టడాలకు జరిపితే చర్యలు తీసుకోవాలి



నర్సీపట్నం : అనధికార కట్టడాలకు జరిపితే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబు అన్నారు. నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో టౌన్ ప్లానింగ్ లైసెన్సు సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనధికార కట్టడాలు ఎవరు పురపాలక సంఘంలో చేపట్టారో, ప్లాన్ అన్‌లైన్‌లో లైసెన్సు సర్వేయర్ ద్వారా సబ్మిట్ చేసిన అనంతరం 15 రోజుల్లో ఆమోదించబడునని, అనధికార కట్టడాల వలన ఆస్తి పన్ను విధింపునకు 100శాతం ఫెనాల్టీతో పన్ను విధించబడుతుందన్నారు. బ్యాంకు లోన్లు మంజూరు కావన్నారు. ఇంకా అంతస్తు నిర్మాణం చేయాలంటే ప్లాన్ అప్రోవల్ కాదన్నారు. కావున అందరూ బిల్డింగ్ ప్లాన్ ఆమోదం పొందాలన్నారు. ఇంకా ఏమైనా అనధికార కట్టడాలు జరిగితే పురపాలక సంఘం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టిపిఒ సునీత, టిపిఎస్ నారాయణ, లైసెన్సు సర్వేయర్లు పాల్గొన్నారు.

## మనబడి రుణం తీర్చుకుందాం

దేవరాపల్లి : బడి బయట పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మనబడి రుణం తీర్చుకుందామని మండల పరిషత్ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.రామారావు అన్నారు. స్థానిక అంబేద్కర్ కాలనీలోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాల 2 వ వార్షికోత్సవం మంగళవారం జరిగింది .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల భోదన జరుగుతుందన్నారు. ఆనంతరం పాఠశాల విద్యార్థిని 'విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.దేముడు, బి.వి సాగర్, జి.మేరీ ఆల్బర్ట్ టైం, బి.దేముడమ్మ, పాఠశాల చైర్మన్ పి .భవాని, అంబేద్కర్ యూత్ సంఘము అధ్యక్షులు కాటపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పైడిమాంబ పండుగ



పరవాడ: పరవాడ మండలము పెదముషిడివాడ గ్రామంలో మంగళవారము శ్రీపైడిమాంబ అమ్మవారి పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు అందరూ వేకువ జాము నుండే అమ్మవారిని దర్శించికోని, పూజలు చేశారు. ఎంపిటిసి సభ్యులు సాలాపు అమ్మాజీ గోవింధ, తాజా మాజీ సర్పంచ్ బంధం నూకరత్నం, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు యలమర్తిబుజ్జి (లెజండ్), వైసిపి నాయకులు ఎమ్.కిరణ్ చందు, పల్లా అప్పారావు(కబడ్డీ) తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరము సాయంత్రము ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలును ఎంతగానో అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గ్రీన్‌వాలీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

గొలుగొండ : మండలంలోని జోగుంపేటలో గల గ్రీన్‌వాలీ పబ్లిక్ స్కూల్‌లో 10వ వార్షికోత్సవం మంగళవానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్, రిటైర్డు డిజి డిఎంహెచ్ఒ డాక్టర్ రాయపురెడ్డి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య నేటి సమాజానికి అవసరమని, ఆ దిశగా విద్యాసంస్థలు కృషి చేసి సమాజానికి మంచి పౌరులని అంది వ్వాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కరస్పాండెంట్ గాదె శ్రీనివాసరావు మాట్లాడుతూ స్కూల్ స్థాపించి 10 సంవత్సరాల్లో గత ఏడాది మా స్కూల్లో 5వ తరగతి వరకు చదవి 6 నుంచి 10 వరకు వివిధ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు 9.0 నుంచి 10/10 పాయింట్లు సాధించి స్కూల్‌కు మంచి పేరు తెచ్చారన్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా ఎపిఎస్‌డబ్ల్యూఆర్‌లో 8 మందికి 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులను విద్యాపరంగా పైకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో స్కూల్ స్థాపించామన్నారు. ఎపిఎస్‌డబ్ల్యూఆర్ ఎంపికైన విద్యార్థులను అభినందనలు తెలిపారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలంరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కల్వర్టు బురదలో కూరుకుపోయి వ్యాన్

గొలుగొండ : మండలంలోని నర్సీపట్నం కేడిపేట రహదారి విస్తరణ పనుల్లో భాగంగా చేపడుతున్న కల్వర్టుల వద్ద ఇటీవల కురుస్తున్న చిన్నపాటి వర్షాలకే కల్వర్టుల వద్ద డైవర్షన్ రోడ్డు నీటమునగడం బురదమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన చిన్నపాటి వర్షానికే కల్వర్టుల నిర్మాణ పనుల వద్ద భారీ ఎత్తున నీరు నిలిచిపోవడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం రాత్రి కేడిపేట నుంచి నర్సీపట్నం లోతుతో వస్తున్న వ్యాన్ ఈ కల్వర్టు వద్ద రోడ్డుకు అడ్డంగా బురదలో కూరుకు పోయింది. దీంతో మంగళవారం మధ్యాహ్నం వరకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.

# మంచి నీటి సమస్యని పరిష్కారించాలి

### మండల సమావేశంలో ఎంపీపీ



భీమునిపట్నం : భీమిలి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి యరబాల కృష్ణవేణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో ఎం.పి. టి సి సభ్యులు మాట్లాడుతూ భీమిలి రూరల్ మండలంలో త్రాగు నీటి సమస్య ఎక్కువగా ఉందనీ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. జడ్పీటీసీ సరగడ అప్పారావు మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామంలో నివసించే ప్రజలు త్రాగడానికి నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనికి ఆర్ డబ్ల్యుఎస్ఎ ఈ కార్తీక్ మాట్లాడుతూ నీటికి ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికిన తాగునీటి సమస్యను పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సి.హెచ్ సంధ్యా రత్నప్రభ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ కు అవసరమైన 250 కిట్వాల సోనా మసూరి, సాంబమసూరి మరియు 1156 రకాల విత్తనాలు అవసరమని తమ శాఖ ఉన్నతాధికారులుకు ప్రతి పాదనలు పంపామని ఆమె తెలిపారు. ఎం.పి.పి. యరబాల కృష్ణవేణి మాట్లాడుతూ తాగునీరు పారిశుధ్యం నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సాధించాలని ఆమె అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో లవరాజు, వైస్ ఎం.పి.పి గరికిన నాగమణి, విస్తరణాదికారి కుమార్, ఎంఇఓ కె. అమృత బాలమణి, ఎం.పి. టి.సి సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రహదారికి పోర్టు ఛైర్మన్ గ్రీన్‌సిగ్నల్

### - హర్షం వ్యక్తం చేసిన సాలగ్రామపురం నివాసితులు



విశాఖపట్నం : సాలగ్రామపురం పోర్టు క్వార్టర్స్ నుంచి రహదారి అవకాశం కల్పించడానికి విశాఖ పోర్టు ట్రస్టు చైర్మన్ ఎం.తిరుమల కృష్ణ బాబు అంగీకారం తెలపడాన్ని సాలగ్రామపురం నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. పోర్టు అధికారులు ప్రహరీని నిర్మించి రహదారిని మూసివేశారన్న కారణంగా గత ఐదు రోజుల నుంచి సాలగ్రామపురం సత్యసాయి నగర్ మహిళా అధ్యక్షురాలు యెరుపల్లి నూకరత్నం నేతృత్వంలో జరుగుతున్న ఆందోళన మంగళ వారంతో తాత్కాలికంగా నిర్మించారు. ఐదవ రోజైన మంగళవారం పోర్టు చైర్మన్ బంగ్లాను ముట్టడిస్తామని ప్రకటించిన నేపథ్యంలో నాల్గవ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై.రవి ఆధ్వర్యంలో సాలగ్రామపురం వద్ద ఆందోళన కారులను అడ్డుకున్నారు. అనంతరం పోర్టు డిప్యూటీ చీఫ్ ఇంజినీరు శ్రీరామచంద్రమూర్తి, సూపరింటెండెంట్ ఇంజినీరు దేముడు, ఎ.ఇ. ప్రకాశరావు, సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. యెరుపల్లి నూకరత్నంతో పాటు స్థానికుల అభ్యర్థన మేరకు పోర్టు చైర్మన్ ఎం.టి.కృష్ణబాబు సానుకూలంగా స్పందిస్తూ రహదారి ఇవ్వడానికి అంగీకరించారని తెలిపారు. దీనిపై ఆందోళనను విరమిస్తున్నట్లు మహిళా అధ్యక్షురాలు యెరుపల్లి నూకరత్నం ప్రకటించారు. గ్రామ అధ్యక్షులు బి.కృష్ణ, ముర్రి మహాలక్ష్మి, కె.సూరిబాబు, వై.మీరాసాహెబ్, తలారి పార్వతి, ఎస్. చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం ఎంతైనా అవసరం



అనకాపల్లి : విద్యార్థులు సృజనాత్మకకు పుస్తక పఠనం ఎంతైనా అవసరమని సబ్ జైల్ సూపరిడెంట్ ఒమ్మి అప్పలనారాయణ అన్నారు. మంగళవారం ప్రపంచ పుస్తక దినోత్సవం పురస్కరించుకుని, స్థానిక సిద్ధార్ధ సోషల్ సర్వీసెస్ కల్చరల్ అసోషియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యంలో చిన్న వీధి జార్జిక్లబ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆశా దీపం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ తరాలకు పుస్తక పఠనం ఎంతైనా అవసరమని విద్యార్థులు గ్రంథాలయాలను ఎక్కువగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. బల్లా నాగభూషణం మాట్లాడుతూ పాఠశాలలే దేవాలయాలుగా విద్యార్థులు భావించి, ఉపాధ్యాయుల వద్ద గౌరవ మర్యాదలతో మెలగాలని సూచించారు.

అనంతరం గెలు పొందిన విద్యార్థు లకు బహు మతులు, ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేసారు.

తొలుత సరస్వతీ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శైలజ, సంస్థ కార్యదర్శి షీలా మాణీలు, ఉపాధ్యక్షులు, జి. సత్యనారాయణ మూర్తి, సభ్యులు రొబ్బా మల్లేశ్వర రావు, ఎ. శ్రీనివాసరావు, బి. శ్రీనివాసరావు, కె. తబిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేక్ సంస్థ ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ

### నేక్ సహాయ సంచాలకులు రవికుమార్



మాట్లాడుతున్న నేక్ సహాయ సంచాలకులు రవికుమార్

నర్సీపట్నం : రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్(నేక్) తాపీ మేస్త్రి, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్ రంగాల కార్మికులకు 15 రోజుల పాటు నైపుణ్యా బివృద్ధి శిక్షణ ఉచితంగా నిర్వహిస్తున్నామని సంస్థ సహాయ సంచాలకులు ఎస్‌వీఎస్‌ఎస్. రవికుమార్ తెలియజేశారు. అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో నమోదు చేసుకున్న 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయస్సు గలవారై ఉండాలన్నారు. మాకవరపాలెంలో గల ఎస్‌సి బాలుర హాస్టల్లో శిక్షణ నిర్వహించబడుతుందని, శిక్షణా కాలంలో ఉచిత భోజన వసతి సౌకర్యాలతో పాటు షులు, సాక్స్, హెల్మెట్, యూనిఫామ్, పుస్తకాలు, పెన్ అందజేస్తామన్నారు. శిక్షణ అనంతరం ప్రభుత్వ దృవపత్రంతో పాటు కార్మిక శాఖ ద్వారా రూ.4,500 లు స్టైఫండ్ అందజేయబడుతుందన్నారు.

లేబర్ గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, నాలుగు ఫొటోలతో శిక్షణా కేంద్రంలో నమోదు చేసుకోవచ్చు నన్నారు. వివరాలకు 9394885164, 9490219717, 8500 502395 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.

## గిరిశిఖర గ్రామాల్లో గర్భిణీల వసతిగృహా నిర్వహణ అద్భుతం : కేంద్ర బృందం కితాబు



విజయనగరం: గిరిశిఖర గ్రామాల్లో గర్భిణీల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని వారు సుఖ ప్రసవం జరిగే వరకు సంబంధిత శాఖల ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణలో వసతి గృహంలో వసతి కల్పించి సేవలు అందించడం అద్భుతమని దీనిని గిరిజన స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని కేంద్రబృందం ప్రతినిధులు సూచించారు. భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ రెవెన్యూ విభాగం సంచాలకులు ఐ.ఆర్.ఎస్. అధికారి నవనీత్ మనోహర్ ఆధ్వర్యంలో భారత మనావ వనరుల అభివృద్ధి శాఖ ఉప కార్యదర్శి పి.పి.గుప్తా బృందం సాలూరు, గుమ్మలక్ష్మీపురంలో వై.ట.ఇసి కేంద్రాల్లో నిర్వహిస్తున్న గర్భిణీల వసతి గృహాలను సందర్శించారు. దేశంలో ఎంపిక చేసిన యాస్పిరేషన్ జిల్లాలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన మూడు జిల్లాల్లో విజయనగరం ఉన్న విషయం విధితమే. జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న గర్భిణీ వసతి గృహం కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో నీతి అయోగ్ ఆకర్షించింది. ఇతర రాష్ట్రాల్లో ఈ పథకం అమలు చేసేందుకు వచ్చిన కేంద్రబృందం ముందుగా సాలూరు గృహాన్ని సందర్శించారు. అక్కడ అందిస్తున్న సేవలు, ఉపయోగాలు ఆరాతీశారు. అనంతరం గుమ్మలక్ష్మీపురం కేంద్రాన్ని పరిశీలించారు. వైద్య, ఐటిడిఎ, ఐసిడిఎస్ అందిస్తుప్ప సేవలు గర్భిణీల ద్వారా తెలుసుకున్నారు. గిరిశిఖర ప్రాంతాల్లో ప్రసససససససససవ సమయంలో వారు పడుతున్న ఇబ్బందులు అధిగమించడమే కాకుండాపౌష్టికాహారం, తగు విశ్రాంతి, వ్యాయామం, యోగా సానుకూల ధృక్పధం పెంచడం మాతా శిశు మరణాల సంక్య తగ్గించడం చూసి ఆవావర్కర్ల సేవలు, ఎఎన్ఎంల నిరంతర పర్యవేక్షణ గుర్తించారు. గిరిశికర ప్రాంతాల నుండి ఫీడర్ అంబులెన్&్ల ద్వారా కొండ దించి వారిని అంబులెన్సుల ద్వారా వసతిగృహాలకు తీసుకురావడం పట్ల కేంద్ర బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది. తక్కువ హెబితో వచ్చినా పౌష్టికాహారంతో వారిని ఆరోగ్యవంతులను చేయడం ప్రవ సమయంలో త్తా, మామ తల్లిదండ్రులకు కూడా వసతి కల్పిండంతో రక్తం సరిపోని సమయాల్లో రకత&ం అందించే చర్యలు కూడా చేపడుతున్నారని గ్రహించారు. ఖాళీ సమయాల్లో కుట్లు, అల్లికలు, ఇతర క్రాఫ్ట్ పనులు నేర్పుతున్నారని వారు తెలిపారు. ఈ పర్యటనలో ఐటిడిఎ పదక సంచాలకులు డా.జి.లక్ష్మిశ, డిఎంహెచ్ఓ డా.విజయలక్ష్మి, డా.రవికుమార్, డా.ఉషక్క, సిఇఒ జె.విజయలక్ష్మి, ఎస్సీ కార్పరేషన్ ఏడి.సునీల్‌రాజ్‌కుమార్, ఆయా వైద్య అధికారులు, ఎపిడిలు, ఐసిడిఎస్ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి : జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్

విజయనగరం: ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదన్నారు. ప్రతీ పౌరుడ్ని ఉత్తమంగా తీర్చిదిద్దిన ఘనత ఉపాధ్యాయుడిదే నన్నారు. విద్యార్థులను పూర్తిగా చదువుకే పరిమితం చేయకుండా, వారిలో క్రీడల పట్ల ఆసక్తిని కూడా పెంచే విధంగా చూడాలన్నారు. క్రీడలను ఆడడం వలన విద్యార్థులలో పోరాడే తత్వం పెరుగుతుందని, గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే పరిపక్వత వస్తుందనిజిల్లా ఎస్పీఎ.ఆర్. దామోదర్ అన్నారు. స్థానిక కంటోన్మెంటునందు పోలీసుశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న శార్వాణి పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులోచురుకుదనం, శారీరక దారుఢ్యం పెరగడం, పట్టుదల, క్రమశిక్షణ అలవడుతాయన్నారు. శార్వాణి పోలీసు వెల్ఫేర్ ఆంగ్ల పాఠశాలను మరింతగా అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తామని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామన్నారు. వేసవి శిక్షన శిబిరాన్ని కూడా పాఠశాలలో నిర్వహించి, బాట్మింటన్ క్రీడాంశంలో రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు. విద్యా ర్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కృషి చెయ్యాలన్నారు. చదువుల్లో రాణించిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ బహు మతులను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, ఆర్ఐలు రామకృష్ణ, శంకరరావు, స్కూలు ప్రిన్సిపాల్ అప్పారావు, స్కూలు కరస్పాండెంటు ప్రసాదరావు ,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజులు పడిపోయాయి

యానాం జిక్రియనగర్‌కు చెందిన చక్కపల్లి వెంకట శారదా మాధవి, (కుమార్తె) వెంకటేశ్వర్లు కుదుడ్డు సూర్యప్రకాశరావు, (తండ్రి) మావుళ్లు నుండి దఖలు పడిన ఖాళీ నివేశన స్థలం కాకినాడ మధురానగర్, ఎస్. అచ్యుతాపురంలో గల స్థలం నెం. 11.87/97 ఒరిజినల్ దస్తావేజులు పడిపోయాయి. ఫిబ్రవరి 26వ తేదీన యానాం పాతబస్టాండ్ నుండి జిక్రియనగర్ ఇంటికి వెళు తుండగా మార్గమధ్యంలో పడిపోయాయి. ఇవి ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

చక్కపల్లి వెంకట శారదా మాధవి (కుమార్తె) వెంకటేశ్వర్లు డోర్ నెం. 8-1-25 జిక్రియనగర్, మొదటి క్రాస్ వీధి యానాం సెల్ నెం: 9491446926

## అంగరంగ వైభవంగా మైహోమ్ ఇండస్ట్రీలో

# వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



యలమంచిలి : మండలంలోని ములకాపల్లి సమీపంలో గల మైహోమ్ సిమెంట్ ఫ్యాక్టరీలో వెలసిన శ్రీవ్యూహలక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సప్తమ బ్రహ్మోత్సవాలు ఈ నెల 25 నుండి28 వ తేదీ వరకూ కడురమ్యంగా జరిపేందుకు ఫ్యాక్టరీ యాజ మాన్యం అన్ని ఏర్పాట్లు చేసింది. గత ఆరు సంవత్సరాలు నుండీ త్రిదండ శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి వారి అమృత హస్తములతో ఈ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరిపించడము ఆనవాయితీగా మారింది.అదేవిధంగా ఈ ఏడాది కూడా ఏడవ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఫ్యాక్టరీ మ్యానేజింగ్ డైరెక్టర్ జూపల్లి రామేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా25వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ బ్రహ్మోత్సవాలలో విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణము వేద,స్వస్తి వచనములతో యాగశాల ప్రవేశం,శ్రీ విష్వక్సే నారాధనము, పుణ్యాహవాచనము, రక్షా బంధనము, అంకురార్పణ,26 వ తేదీన ఉదయం 8 గంటల నుండి యాగశాలలో జ్వాలా తోరణం,ధ్వజ కుంభ ఆరాధన,మహా కుంభ స్థాపన,అగ్ని ప్రతిష్ఠ,27వ తేదీ ఉదయం 6 గంటల నుండీ యాగశాలలో నిత్యారాధన,శ్రీ భూ సమేత శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడునని తెలిపారు. కళ్యాణము అనంతరం తీర్థ ప్రసాదాలుతో పాటుగా భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం ఏడు గంటలకు శ్రీ కళ్యాణ శ్రీనివాస స్వామికి గరుడ వాహన సేవ నిర్వహించబడునని 28 ఉదయం 8 గంటలకు మహా పూర్ణాహుతి అష్టోత్తరము,108 కలిశాలతో అభిషేకం,10:30 గంటలకి శ్రీవారి చక్ర స్నానముతో

ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని నిర్వాహకులు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ విహెచ్ చౌదరీ,ఎల్.శ్రీనివాస్ రావు, సెక్యూరిటీ ఇంచార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి మరోపోరాటం : సుబ్బారావు




గాజువాక : కన్నతల్లి మాదిరిగా విశేష సేవలందిస్తూ ప్రజారోగ్య పరిరక్షణలో ప్రముఖ భూమిక పోషిస్తున్న పారిశుధ్య కార్మికులు నిరంతరం ప్రత్యక్ష దోపిడీకి గురవుతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్షులు జి.సుబ్బారావు అన్నారు.ఈ మేరకు మంగళవారం చినగంట్యాడలోని ఎఐటియుసి కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ జివిఎంసి పరిధిలోని కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికుల పెండింగ్ సమస్యలపై అధికారుల వైఖరితో మరో పోరాటం తప్పేలాలేదని,కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు అంగీకరించిన అంశాల అమలులో అధికారులు అలసత్వం వహిస్తున్నారని అన్నారు.కార్మికులకు గుర్తింపు కార్డుల జారీ సహా ప్రతి నెల 5వ తేదీన జీతాలు ఇవ్వడానికి అంగీకరించిన అధికారులు ఆ విషయంలోనూ నిర్లక్ష్యధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు.మరణించిన కార్మికుల పేరుబదిలీ అంశంలో సాక్షాత్తు కమిషనర్ నియమించిన కమిటీ కాలయాపన దిశగా సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.13 నెలల పిఎఫ్,ఇఎస్ఐ సమస్య సహా 151వ నెంబరు జిఓ ప్రకారం రావలసిన 50% బకాయిలు చెల్లింపు వంటివి అందని ద్రాక్షగా ఉన్నాయని అలాగే 142 జీవో ప్రకారం గా 16300/- కనీస వేతనం,అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం 18000 కనీస వేతనం,సమాన పనికి సమాన వేతనం వంటివి కలగానే మిగిలాయని పేర్కొన్నారు.విధినిర్వహణలో కార్మికులకు అవసరమైన భద్రతా పరికరాలను అందించడంలో విఫలమైన అధికారులు కాంట్రాక్టర్లకు మద్దతుగా నిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మలేరియా విశ్రాంతి కార్మికుల నుంచి నూతన కాంట్రాక్టరు డబ్బులు వసూలు చేస్తున్నారని అందిన ఫిర్యాదుపై నిజాయితీపరుడిగా పేరున్న నగరకమిషనర్ పట్టించుకోకపోగా కాంట్రాక్టర్ కు వత్తాసుపలకడం ఆశ్చర్యానికి గురిచేసిందని,లంచం అడిగినా తీసుకున్నా నేరమే అని కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ కార్మికుల నుంచి లంచం అడిగిన కాంట్రాక్టర్ చెప్పిన విధంగా చేయమన్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు తమధోరణి మార్చుకొని పెండింగ్ సమస్యలను పరిష్కరించని పక్షంలో మరోపోరాటానికి యూనియన్ పరంగా సిద్ధపడుతున్నామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో జివిఎంసి పర్మినెంటు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి,గాజువాక జోన్ నాయకులు గొలగాని. అప్పారావు,కె.వి రమణ, గణేష్,నాగరాజు,రాణి, బాలరాజు,చిన్నారావు, మలేరియా వర్కర్ బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెంకే శ్రీనివాస్ బాబా ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం...

### 30 మందికి ఉచిత కంటి ఆపరేషన్‌లు



కాకినాడ రూరల్ : కాకినాడ రోటరీ క్లబ్ రీజనల్ చైర్మన్మరియు శ్రీనివాసబాబా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ పెంకే శ్రీనివాస్ బాబా ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని, పాత గైగోలు పాడు ఎంపీపీ స్కూల్ ఆవరణలో మంగళవారంఉదయం నిర్వహించారు. పెద్ద ఎత్తున వృద్ధులు, మహిళలు ,కంటి పరీక్షలు చేయించుకున్నారు, అనంతరం బాబామీడియా తో సుమారు 140 మంది కి డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షణ లో కంటి పరీక్షలు నిర్వహించామని, అందులో 30 మందికి కంటి ఆపరేషన్ ఉచితంగా చేయిస్తామని అన్నారు, ప్రతియేటా తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గం అంతానిరుపేదలకు ఎన్నో సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ పలివెల త్రిమూర్తులు, దొమ్మేటి సత్యనారాయణ, పెంకే సత్యనారా యణ, మేడిశెట్టి లక్ష్మణరావు , కిరణ్ హాస్పత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ సప్లయి రికార్డులను సక్రమంగా నిర్వహించండి

విశాఖపట్నం : వాటర్ సప్లయి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. తనఛాంబర్‌లో అధికారులతో త్రాగునీటిసరఫరా, ఆస్తిపన్ను, నీటిపన్ను వసూలుపై మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రోపర్టీట్యాక్సు, నీటిపన్నులను రోజువారీగా వసూలు చేయాలని కోరారు. ప్రతి నెల వృత్తి పన్నును రూ.3 లేదా రూ.4 కోట్లు వసూలు చేయడానికి కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు. 2018-19 మరియు 2019-20 ఆర్ధిక సంవత్సరాలకు సంబంధించిన పన్నులను వసూలు చేయాలని ఆదేశించారు. నగరంలోని అన్ని రిజర్వాయర్లకు నీటిని పంపింగ్ చేయాలని పేర్కొన్నారు. కాలువలను రెగ్యులర్‌గా పర్యవేక్షించాలని కోరారు. నీటి చౌర్యం, లీకేజిలను అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రూ.60 లక్షలతో పైపులకు తాత్కాలిక ప్రణాళిక అమలు చేసి మే 15వ తేది నాటికి పైపు మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. గత సమీక్షకు సంబంధించిన మినిట్స్‌పై కార్యాచరణ నివేదిక అందజేయాలని పేర్కొన్నారు.

సమీక్షా సమావేశాలకు అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి , అదనపు కమిషనర్ (ఫైనాన్స్) టి.సకలారెడ్డి, సిసిపి విద్యుల్లత, చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గాప్రసాద్, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, డిసిఆర్ ఆర్.సోమన్నారాయణ, యస్.ఇ రాజారావు, అడ్వయిజర్ జగన్‌మోహనరావు, ఇ.ఇ చక్రవర్తి, మహేష్ తదితరులు హాజరైనారు.

## ఘనంగా భాగిర్ధమ్మ తీర్ధమహోత్సవం



కాత్రేనికోన : కాత్రేనికోన మండలం కాత్రేనికోన మార్కెట్ సెంటర్ లో వేంచేసి ఉన్న భాగిర్ధమ్మ అమ్మవారి తీర్ధమహోత్సవం మంగళవారం కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తీర్ధమహోత్సవాన్ని తిలకించారు. అనంతరం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

# అంతర్జాతీయ క్రీడల్లో నేత్ర విద్యాలయ విద్యార్థుల ప్రతిభ

- ప్రతిభకు అంధత్వం అడ్డురాదు
- కొలంబియాలో 9 బంగారు పతకాలు కైవశం




డాబాగార్డెన్స్: చదువుతోపాటు జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో నేత్ర విద్యాలయ విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని విద్యాలయ సెక్రెటరీ నారాయణ రెడ్డి అన్నారు .మంగళవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులు అంధత్వం అడ్డురాదని ఎంతో క్రమశిక్షణతో అందరూ ఏ గ్రేడ్ సాధించారని రెడ్డి కొనియాడారు .ఢిల్లీలో జరిగిన క్రీడల్లో దేశం నలుమూలల నుంచి ఎంతో మంది క్రీడాకారులు పాల్గొన్న నేత్ర విద్యాలయం విద్యార్థులు 6 బంగారం , 6 వెండి , 6 కాంస్య పతకాలు సాధించారని పేర్కొన్నారు .కొలంబోలో జరిగిన జరిగిన అంతర్జాతీయ క్రీడల్లో 9 బంగారు పతకాలు సాధించి విశాఖను క్రీడారంగంలో అంతర్జాతీయ స్థాయిలో తీసుకువెళ్లారని విద్యార్థులను అభినందించారు నారాయణరెడ్డి .ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎన్ రాజు , వర్మ , శిరీష , ఎమ్మెస్ రాజు తదితరులు పాల్గొన్నారు .



*భీమిలీ మండలం జేవి అగ్రహారం , బోరపేట వాస్తవ్యులు కీ. శే. వమ్మి సింహాచలం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సాధూరావు రామకృష్ణ , అప్పలరాజు ఏర్పాటు చేసిన భోజనము మిగిలినది వెంటనే ఆ భోజనమును డి. సి. ఆర్. సేవారథం ద్వారా రోడ్డు పక్కన ఉన్న అభాగ్యులకు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమం లో శివ పాల్గొన్నారు.*

# రోడ్డు ప్రమాదంలో డాక్టర్ మృతి



మధురవాడ : ఘోర రోడ్ ప్రమాదంలో డాక్టర్ మృతి చెందారు పీఎంపాలెం పోలీసులు చెప్పిన వివరాలు ప్రకారం నగరంలో ఎన్నారై హాస్పిటల్ లో ఆర్ ఎం ఓ గా పనిచేస్తున్న ఆర్.చౌదరి మధురవాడ కొమ్మాది లో సొంత పని నిమిత్తం వచ్చి తిరిగి వెళ్తుండగా కార్ షెడ్ కూడలి వద్ద వెనకనుంచి అతి వేగంగా వస్తున్నా లారీ డి కొనడంతో డాక్టర్ చౌదరి సంఘట స్థలంలో నే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్యా ఒక బాబు, పాపా ఉన్నారని పోలీసులు తెలిపారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజెచ్ కి తరలించిన పీఎంపాలెం పోలీసులు ఎస్ఐ రవి కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చోడపల్లి అమ్మవారిని దర్శించుకున్న కన్నబాబురాజు



అచ్యుతాపురం : చోడపల్లి అమ్మవారి పండుగ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం యలమంచిలి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు ) చోడమాంబిక అమ్మవారిని దర్శించికొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . అమ్మవారిని దర్శించుకున్న వారిలో వెంకటిపతిరాజు ,మాజీ ఎంపీపీలు చేకూరి శ్రీనువాసురాజు ,వడిశల శ్రీనువాసురావు ,నర్మాల కుమార్ ,పిన్నంరాజు వాసు ,వైసిపి మండల యువజన అద్యక్షుడు గండిబోయిన వెంకట్ ,కోన బుజ్జి ,ధర్మిరెడ్డి నాయుడు, గంగులీ తదితరులు ఉన్నారు .

## అప్పుల ఊబిలోకి రాష్టం : మాజీ మంత్రి ఆనం

నెల్లూరు : ప్రతి నెల ఓవర్ డ్రాఫ్ట్‌ల పేరుతో కోట్ల రూపాయల నగదు చెల్లింపులు చేస్తూ నేడు ఆర్ధిక వ్యవస్థను కోలులోని పరిస్థితిలో తేదేపా ప్రభుత్వం తీసుకుపోయిందని మాజీ మంత్రి, వైకాపా నాయకుడు ఆనం నామనారాయణరెడ్డి వెల్లడించారు.

# కరాటే కిట్‌లను పంపిణీ చేస్తున్న గేదెల రమణ

మల్కాపురం: క్రీడల్లో యువత ముందుకు రావాలి ఉద్దేశంతో కరాటి కిట్ లను పంపిణీ చేస్తామన్నారు పారిశ్రామిక ప్రాంతం 49 పరిధిలోగల క్రాంతినగర్ శిక్షణ పొందుతున్న కరాటి విద్యార్థులకు దృష్టిలో పెట్టుకొని యువతకి చేయూతనివ్వాలని ఉద్దేశ్యంతో పశ్చిమ నియోజకవర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గేదల రమణ ఆధ్వర్యంలో కరాటి కిట్ లను యువతకి అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో మంచి నైపుణ్యం చూపిస్తున్నారని ప్రధానంగా చిన్నతనం నుండే కరాటే బాక్సింగ్ చాలామంది ఉత్సాహం చూపిస్తున్నారని దీనిని దృష్టిలో పెట్టుకుని కరాటే కిట్ ను పంపిణీ చేస్తున్నామని కరాటేలో బాక్సింగ్ లో ఇప్పటికి ఎన్నో పతకాలు సాధించారని దీనిని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షులు డాక్టర్ మళ్ల విజయప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి వెంటనే స్పందించి విద్యార్థులకు కరాటే క్రీడాకారులు అంతా మళ్ల విజయ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ సునీల్ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షలు పక్కాగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్



నెల్లూరు : మే 1 నుంచి 8వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షలను పక్కాగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇవ్వరాదని జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు ఆదేశిం చారు. ఈ పరీక్షల్లో ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లైతే సంబంధిత సూపరింటెండెంట్లు, సమన్వయ కర్తలు, ఇతర అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఓపెన్ స్కూల్ పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్, 10వ తరగతి పరీక్షలకు సంబంధించి మొత్తం 5,080 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, అందులో 2,700 మందికిపైగా రెగ్యులర్ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ప్రాక్టికల్స్ ఉంటాయన్నారు. ఇంటర్ పరీక్షలకు సంబంధించి 9 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 10వ తరగతికి సంబంధించి 8 మంది చీఫ్ సూపరింటెం డెంట్లను నియ మించడం జరి గిందని, మొత్తం 3 ప్లైయింగ్ స్క్వాడ్ లను కూడా నియమించా మని వివరించారు.

# హాట్ సమ్మర్.. కూల్ ప్లేసెస్



మన దేశంలో ప్రజలు ఫ్యాన్ల గాలికి సరిపడక, కూలర్లు, ఏసీలు అంటూ వెతుక్కుంటున్నారు. చల్ల గాలికోసం వెతుకుతున్నారు. ఇంత హాట్ సమ్మర్‌లో కూడా అక్కడమాత్రం జీన్స్, స్వెటర్స్, షూస్ తప్పని సరిగా వేసుకోవాలి. లేకపోతే చలికి గజగజ వణికిపోవాల్సి వస్తుంది. ఆ ప్రదేశాలేంటి.. వాటి ప్రత్యేకతలేంటో చదివేయండి. ఎండలు మండిపోతున్నాయి. ముఖాలు మాడిపోతున్నాయి. వేడిని తట్టుకోలేక ఊటీ, కొడైకెనాల్‌లాంటి హిల్ స్టేషన్ల బాటపడుతున్నారు భారతీయులు. ఎండల విషయం పక్కన పెడితే ఇరవై నాలుగు గంటలు మంచు కురిసే దేశాల్లో పరిస్థితి ఎలా ఉంటుంది. ఇవి ప్రపంచంలోనే అత్యంత చల్లని నగరాలు.. ఈ మండుటెండల్లో వెళ్లి వేసవిని కాస్త చల్లగా మార్చుకోండి. ఈ హాట్ సమ్మర్.. కూల్ ప్రదేశాల గురించి చదివి.. వీలైనప్పుడు ఓ ట్రిప్పేసి రండి..

### అస్తానా, కజకిస్థాన్




అతి తక్కువ ఉష్ణోగ్రత కలిగి ఉన్న నగరాల్లో ఇదొకటి. శీతాకాలంలో మైనస్ 30నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. ఎనిమిది లక్షల మంది నివాసముంటారు ఇక్కడ. నవంబర్ నుంచి ఏప్రిల్ వరకు ఈ నగరంలో ఉన్న నదిలో నీరు గడ్డకట్టిపోతుంది. ప్రయాణాలు సాగవు.



### వెర్కోయాన్స్, రష్యా

ఒమైకాన్ పక్కనే ఉన్న వెర్కోయాన్స్ కూడా అతి చల్లని నగరాల్లో ఒకటి. చలికాలంలో రాకపోకలన్నీ స్తంభించిపోతాయి. యానా నది మీద ప్రయాణ రాకపోకలు జరుగవు. కేవలం హెలిక్యాప్టర్ల ప్రయాణమే సాధ్యమవుతుంది. అదొక్కటే ఏకైక మార్గం. ఇక్కడి జీవితాలు చాలా భిన్నంగా ఉంటాయి. గుడారాలు వెచ్చగా ఉండడం కోసం 24 గంటలు మంటలు పెట్టుకొని జీవిస్తారు. ఇక్కడి జనాభా కూడా చాలా తక్కువ. కేవలం 1300 మంది నివసిస్తారిక్కడ. వేట ఇక్కడి ప్రజల ప్రధాన వ ృత్తి.



### స్నాగ్, కెనడా

ఇదొక చిన్న గ్రామం. కెనడాలోని యుకున్లోని అలస్కా హైవే వద్ద ఉన్నది. ఇక్కడి ప్రజలు చలికాలంలో అసలు బయట కనిపించరు.కారణం చలికి తట్టుకోలేకపోవడం. వ ృత్తులకు, వ్యాపారాలకు సెలవులు ప్రకటించి ఇండ్లలో ఉండిపోతారు.



### ఉలాన్బాతర్, మంగోలియా

13 లక్షల మంది నివాసముండే పెద్ద నగరం. మంగోలియా రాజధాని కూడా ఇదే. గుడారాల ముందు బొగ్గులతో నిప్పులను తయారు చేసుకొని వెచ్చదనంతో ఉంటారు. చలికాలంలో ఇక్కడి ప్రజలు ఇండ్లలోనే ఉంటారు. ఇక్కడి ప్రజలను వేరే దేశాలకు పంపే ప్రయత్నాలు చేస్తున్నది అక్కడి ప్రభుత్వం.

### ఒమైకాన్, రష్యా



ఆర్కిటిక్ సర్కిల్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో 500 మంది జనాలు మాత్రమే నివసిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అతి చల్లని ప్రదేశం. ఇక్కడ జనవరి ప్రాంతంలో ఉష్ణోగ్రత మైనస్ 50 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంది. 1933లో అత్యల్పంగా ఉష్ణోగ్రత మైనస్67.7 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఇక్కడ వ్యవసాయం చేయడం సాధ్యం అవదు. వెచ్చగా ఉండడానికి ఎక్కువ చేపలను ఆహారంగా తీసుకుంటారు.

# ఆహార ధరలకు రెక్కలు

న్యూఢిల్లీ: ఆహార పదార్థాల ధరలు మళ్లీ కొండెక్కాయి. గడిచిన కొన్ని నెలలుగా నిలకడగా ఉన్న కొన్ని ఆహార పదార్థాల ధరలు గడిచిన నెలలో భారీగా పెరుగడంతో రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు నాలుగు నెలల గరిష్ఠ స్థాయిని తాకాయి. ఫిబ్రవరిలో 2.57 శాతంగా నమోదైనట్లు కేంద్ర గణాంకాల శాఖ వెల్లడించింది. అక్టోబర్ 2018లో నమోదైన 3.38 శాతం తర్వాత ఇదే గరిష్ఠ స్థాయి. ఫిబ్రవరి 2018లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.44 శాతంగా ఉన్నది. గతేడాది ఫిబ్రవరిలో 3.26 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణ సూచీ ఈసారి -0.66 శాతానికి తగ్గింది. ఈ ఏడాది తొలి నెలలో నమోదైన కన్స్యూమర్ ఫుడ్ ధరల సూచీతో పోలిస్తే ఆ తర్వాతి నెలలో స్వల్పంగా పెరిగి 0.15 శాతానికి చేరుకున్నది. ప్రొటీన్ ఆధారిత ఆహార ఉత్పత్తులైన మాంసం, చేప లు, కోడిగుడ్లు మరింత ప్రియమయ్యాయి. గడిచిన నెలలో వీటి ధరలు వరుసగా 5.92 శాతం వరకు ఎగబాకాయి. చిరుధాన్యాలు కూడా 1.32 శాతం పెరిగాయి. కానీ పండ్లు మాత్రం కాస్త శాంతించాయి. గత నెలలో వీటి ధర 4.62 శాతం చౌకవగా, కూరగాయలు -7.69 శాతం తగ్గుముఖం పట్టాయి. జనవరి నెలలోనూ వీటి ధరలు మరింత తగ్గాయి.

ఇంధనం, లైట్ విభాగం ధరల సూచీ 2.20 శాతం నుంచి 1.24 శాతానికి పరిమితమైంది. జనవరి నెల ద్రవ్యోల్బణ గణాంకాలను 2.05





శాతానికి బదులుగా 1.97 శాతానికి కుదించింది. ద్రవ్యోల్బణం 2.57 శాతానికి ఎగబాకగా, మరోవైపు పారిశ్రామిక వృద్ధి 1.7 శాతానికి దిగజారడంతో మరోసారి వడ్డీరేట్లను తగ్గించాల్సిన అవసరం ఏర్పడిందని ఆర్బీఎల్ బ్యాంక్ ప్రధాన ఆర్థికవేత్త రజిని ఠాకూర్ తెలిపారు. ఆర్థిక రంగం మరింత పరుగులు పెట్టాలంటే వచ్చే నెలలో జరుగనున్న ద్రవ్య పరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లను పావు శాతం కోత పెట్టాలని ఆయన సూచించారు. ద్రవ్యోల్బణం అంచనావేసిన స్థాయిలోనే నమోదైందని, పలు ఆహార పదార్థాలు భగ్గుమనడం వల్లనే గత నెలకుగాను ధరల సూచీ పెరుగడానికి ప్రధాన కారణమన్నారు. కోర్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం కొంత ఊరటనిచ్చే అంశమని, నిర్వహణ ఖర్చులు, ఇంధన ధరలు తగ్గుముఖం పట్టడం ఇందుకు కలిసొచ్చిందని ఆయన చెప్పారు.

# అనసూయకు క్రేజీ ఆఫర్లు...



సెన్సేషనల్ డైరెక్టర్స్, మెగా హీరోలతో %దీఎ =ఖుయిఖుఎబాూఎ ఖజూుఫ్వం: ాబవంఖుఎ,ాజూతీఅశ్రీ 23, 2019, 14:58 శీఖురి% యాంకర్‌గానే కాకుండా నటిగా వెండితెర మీద అద్భుతమైన అభినయాన్ని ప్రదర్శిస్తున్న అనసూయ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీ క్యారెక్టర్ ఆర్టిస్టుగా మారింది. రంగస్థలం మూవీ తర్వాత అనసూయకు ఉన్న గ్లామర్ ట్యాగ్ పక్కకు తప్పుకొని ఫెర్ఫార్మర్ అనే ముద్ర పడింది. దాంతో అనసూయను భారమైన, ప్రధాన పాత్రల్లో నటింపజేసేందుకు తెలుగు సినిమా దర్శకులు, నిర్మాతలు ద ృష్టిపెట్టినట్టు కనిపిస్తున్నది. తాజాగా అనసూయ ముందు మంచి క్రేజీ ఆఫర్లు ఉన్నాయనే మాట వినిపిస్తున్నది. వివరాల్లోకి వెళితే.. %ొశీజూబశ్రీఖతీ ఎఱఎవశీం% 01:38 సినిమాల పబ్లిసిటీ.. మీలో ఎవరికి కోటి, 01:12 రవి తప్పును కవర్ చేస్తున్నారా..? 04:33 "సుకుమార్ మార్క్ చిత్రం అవుతుంది.." రంగమ్మత పాత్ర తర్వాత అనసూయ కెరీర్ రంగమ్మత్త తర్వాత అనసూయ కెరీర్ మరో లెవెల్‌కు చేరుకొన్నది. కేవలం గ్లామర్ తారగానే చూసిన సినీ వర్గాలు.. ఆమెలోని నటిని పసిగట్టారు. ఫన్ అండ్ ఫ్రస్టేషన్ (%ఖీ%2), యాత్ర చిత్రంలో ప్రేక్షకులను మరోసారి ఆకట్టుకోవడం జరిగింది. అందుకే అనసూయ ముందు ఇంపార్టెంట్ పాత్రలు ఆమెకు ఆఫర్ చేస్తున్నారనే విషయం ఫిలింనగర్‌లో ప్రచారం జరుగుతున్నది. సింగిల్ ఫెర్ఫార్మర్‌గా అనసూయ ప్రస్తుతం సచ్చిందిరా గొర్రే, కథనం చిత్రాల్లో సోలో ఫెర్ఫార్మర్‌గా కనిపించబోతున్నారు. తెలంగాణ నేపథ్యంగా తెరకెక్కిన సచ్చిందిరా గొర్రే విడుదలకు ముస్తాబవుతున్నది. అలాగే కథనంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఓ విలక్షణ మైన పాత్రను పోషిస్తున్నది. ఇలా ఫెర్ఫార్మర్‌గా తన ప్రతిభను చాటుకొంటున్న అనసూయను రెండు క్రేజీ ప్రాజెక్టులు దక్కినట్టు తెలిసింది. అల్లు అర్జున్, సుకుమార్ ప్రాజెక్టులో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్‌తో దర్శకుడు సుకుమార్ రూపొందించబోయే తన తదుపతి చిత్రంలో అనసూయకు మరో మంచి పాత్ర దక్కినట్టు తెలిసింది. సినిమాకు బలంగా మారే పాత్రలో కనిపించబోతున్నట్టు సమాచారం. రంగస్థలంలో రంగమ్మత్త పాత్రకు తగిన రేంజ్‌లో ఉంటుందనే మాట వినిపించింది. త్వరలోనే ఈ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉంది. కొరటాల శివ, చిరంజీవి సినిమాలో ఇక కొరటాల శివ, చిరంజీవి కాంబినేషన్‌లో వచ్చే మూవీలోను ప్రధానమైన పాత్రలో కనిపించనున్నారట. ఈ చిత్రంలో స్టోరిలో భాగమయ్యే పాత్రను అనసూయకు కొరటాల కేటాయించినట్టు తెలిసింది. కొరటాల చెప్పిన పాత్ర నచ్చడంతో అనసూయ వెంటనే ఓకే చెప్పినట్టు సమాచారం. సైరా తర్వాత ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నది. రాజేష్ ఆనందన్ తెరకెక్కించే అదిరా మచ్చ అనే చిత్రంలో కూడా అనసూయ నటిస్తున్నది.

## చిత్రభాను

### ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్..



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నాడు. ఓ వైపు సాహో షూటింగ్ జరుగుతుండగానే ప్రభాస్ మరో చిత్రాన్ని ప్రారంభించాడు. జిల్ ఫేమ్ రాధాక ృష్ణ దర్శత్వంలో ప్రభాస్, పూజా హెగ్డే జోడిగా ఓ చిత్రం ప్రారంభమైంది. ఇటలీలో ఈ చిత్ర షూటింగ్ ప్రారంభించారు. 1960. 70 నాటి పరిస్థితుల నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ చిత్రానికి జాన్, అమూర్ అనే టైటిల్స్ ప్రచారంలో ఉన్నాయి. తాజాగా పూజ హెగ్డే ప్రభాస్ చిత్రం గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించింది. రెండు షెడ్యూల్స్ కంప్లీట్ పూజా హెగ్డే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రాధాక ృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రభాస్ చిత్రం గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేశాం. తదుపరి షెడ్యూల్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. గతంలో ఎన్నడూ చూడని అంశాలు ఈ చిత్రంలో తెరక్కిస్తున్నట్లు పూజా హెగ్డే తెలిపింది. యూరోపియన్ పీరియడ్ డ్రామాగా ఈ చిత్రం భారీ స్థాయిలో ఉంటుందని పూజా హెగ్డే తెలిపింది. ప్రభాస్ లాంటి వ్యక్తిని ప్రభాస్ గురించి మాట్లాడుతూ పూజా హెగ్డే అతడిని ప్రశంసల్లో ముంచెత్తింది. ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్.. అతడి లాంటి మంచి మనిషిని ఇంతవరకూ చూడలేదు. ప్రభాస్ చాలా పెద్ద స్టార్.. అయినా కూడా అందరితో మర్యాదగా, పద్దతిగా మెలగడం చూస్తుంటే నాకు ముచ్చటేస్తోంది అని పూజా హెగ్డే ప్రభాస్ పై ప్రశంసలు కురిపించింది. క్రేజీ హీరోయిన్ పూజా హెగ్డే ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్. బడా స్టార్ల సరసన వరుసగా అవకాశాలు దక్కించుకుంటూ దూసుకుపోతోంది. డీజే చిత్రంలో పూజా హెగ్డే అందానికి యువత ఫిదా అయ్యారు. ఆ తర్వాత పూజా హెగ్డే అరవింద సమేత చిత్రంతో ఎన్టీఆర్ సరసన నటించి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం మహర్షి చిత్రంలో, ప్రభాస్ చిత్రంలో నటిస్తోంది. ఇటీవల అల్లు అర్జున్ సరసన రెండోసారి నటించే అవకాశాన్ని దక్కించుకుంది.

### ఇద్దరి లోకం ఒకటే ప్రారంభం



రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ఇద్దరి లోకం ఒకటే సోమవారం హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత దిల్‌రాజు నిర్మిస్తున్నారు. జి.ఆర్.క ృష్ణ దర్శకుడు. తొలుత దిల్‌రాజు, శిరీష్ పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు. ముహూర్తపు సన్నివేశానికి విజయేంద్రప్రసాద్ క్లాప్‌నివ్వగా, ప్రసాద్ కెమెరా స్విఛాన్ చేశారు. తొలి సన్నివేశానికి దిల్‌రాజు మనవడు మాస్టర్ ఆరాన్ష్ గౌరవ దర్శకత్వం వహించారు. దిల్‌రాజు మాట్లాడుతూ రాజ్‌తరుణ్ మా సంస్థలో చేస్తున్న రెండో చిత్రమిది.

యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అంశాలుంటాయి. త్వరలో సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాల్ని తెలియజేస్తాను అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సమీర్‌రెడ్డి, సంభాషణలు: అబ్బూరి రవి, సంగీతం: మిక్కీ జే మేయర్, ఎడిటర్: తమ్మిరాజు.

### దేశంపై ప్రేమతో భారత్

సల్మాన్‌ఖాన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం భారత్. అలీఅబ్బాస్ జాఫర్ దర్శకుడు. దేశభక్తిప్రధానంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. జర్నీ ఆఫ్ ఏ మెన్ అండ్ నేషన్ ఉపశీర్షిక. కత్రినాకైఫ్, దిశాపటానీ కథానాయికలు. ఈ చిత్ర ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు. ఇందులో సల్మాన్‌ఖాన్ ఐదు విభిన్నమైన గెటప్స్‌లో ఆకట్టుకుంటున్నారు.



# నావల్ కమాండర్ల తొలి సమావేశం





విశాఖపట్నం: నావల్ కమాండర్ల సమావేశపు తొలి ఎడిషన్ మంగళవారం న్యూఢిల్లీలో ప్రారంభమయ్యింది. నేవల్ కమాండర్ల సమావేశం ఈ నెల 25 వరకూ జరుగుతుంది. సమావేశం ప్రారంభంలో భాగంగా కేంద్ర రక్షణ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ నేవల్ కమాండర్ల నుద్దేశించి మాట్లాడారు. సమావేశంలో నౌకాదళానికి సంబంధించి పలు విషయాలను రానున్న ఆరు నెలల్లో భారత నౌకాదళం చేపట్టనున్న కార్యక్రమాలు గూర్చి చర్చిస్తారు. కార్యక్రమానికి నేవల్ చీఫ్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ సత్తా చాటుతుంది

- కేంద్రంలో యూపీఏ అధికారం రానుంది
- విభజన హామీలు కాంగ్రెస్‌తోనే సాధ్యం
- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి



డాబాగార్డెన్స్: విశాఖలో రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పైడాడ రమణి కుమారి అన్నారు . మంగళవారం ఎల్లమ్మ తోటలో ఉన్న పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఆమె నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో యూపిఏ గవర్నమెంట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించనున్నందని, కాబోయే దేశ ప్రధాని రాహుల్ గాంధీయేనని పేడాడ రమణి కుమారి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు .

ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన విభజన హామీలు అన్నీ కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని అన్నారు .ఆంధ్రకు అన్యాయం చేసిన, మాట తప్పిన ప్రధాని మోడీకి ప్రజలు ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్తారని రమణి హెచ్చరించారు .

ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాల ద్రోహం చేస్తున్న ప్రధాని మోడీ పై భారతీయ జనతా పార్టీపై ఇలాంటి విమర్శలు చేయకపోవడం వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఎందుకు భయపడుతున్నారని రమణి విమర్శించారు .ఇలాంటి చర్యలుపై ఏపీ ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని ఆమె పేర్కొన్నారు .ఈ కార్యకర్తల సమావేశం పిసిసి అధ్యక్షుడు రఘువీరా రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాల వారీగా నిర్వహిస్తున్నామని రమణి తెలిపారు .ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంకు వెంకటేశ్వరరావు, గుత్తుల శ్రీనివాస్, కందులు నాగరాజు . శింకా, గొంప గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

# గీతం న్యాయ కళాశాలకు జాతీయ ర్యాంకు

## ర్యాంకులను ప్రకటించిన ఇండియన్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్

విశాఖ సిటీ: దేశంలోని అగ్రశ్రేణి 25 న్యాయ విద్యాలయాలలో ఒకటిగా గీతం స్కూల్ ఆఫ్ లా ను గుర్తిస్తూ ఇండియన్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఐఐఆర్ఎఫ్) ర్యాంకులను ప్రకటించిందని గీతం న్యాయ కళాశాల డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు తెలిపారు.

గీతం స్కూల్ ఆఫ్ లా లోని మౌలిక సధుపాయాలు, ఫ్యాకల్టీ సభ్యుల నేపధ్యం, విద్యార్థు నేపధ్యం, సమ్మర్ ఇన్‌టర్న్‌షిప్‌లు, ప్రాంగణ నియామకాల వంటివి పరిగణనలోకి తీసుకుని ఈ ర్యాంకింగ్ ను ప్రకటించారని ఆమె తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ లా కు జాతీయ స్థాయి ర్యాంకుల పట్టికలో స్థానం లభించడం పట్ల గీతం ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, ఇండియన్ సొసైటీ ఆఫ్ ఇంటర్నేషనల్ లా సెక్రెటరీ జనరల్ ఎమ్. కోటేశ్వరరావు, చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎ.లక్ష్మీనాధ్ తదితరులు అభినందన తెలిపారు.

***గీతం స్కూల్ ఆఫ్ లా ప్రత్యేకతలు:***

న్యాయ విద్యా కోర్సులలో ప్రత్యేక అంశంగా డ్రాఫ్టింగ్, ప్లీడింగ్, కన్వెన్సింగ్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ లా గౌరవ ప్రొఫెసర్లుగా దేశంలోని ప్రముఖ న్యాయ కోవిదులు వ్యవహరిస్తున్నారని డైరక్టర్ తెలిపారు.

న్యాయ విద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కోటి రూపాయలతో గ్రంథ సముదాయాన్ని ఏర్పాటు చేశామని అలాగే ప్రత్యేక మూట్ కోర్టు హాల్‌ను నిర్మించామని పేర్కొన్నారు. ప్రస్తుతం వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు గీతం స్కూల్ ఆఫ్ లా లో న్యాయ విద్యను అభ్యసిస్తున్నారని డైరక్టర్ తెలిపారు.

***గీతం స్కూల్ ఆఫ్ లా అందిస్తున్న కోర్సులు :***

న్యాయవాద వృత్తిలో ప్రవేశించాలనే వారికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం స్కూల్ ఆఫ్ లా ఐదేళ్ల న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశాలను కల్పిస్తోంది. ఆర్ట్స్ మరియు కామర్స్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసిన వారికి సహితం న్యాయ విద్యను అభ్యసించేందుకు అవకాశం లభిస్తోంది.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల స్కూల్ ఆఫ్ లా 2019-20 విద్యా సంవత్సరానికి న్యాయ విద్యా కోర్సులకు అడ్మిషన్లును నిర్వహిస్తోంది.

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) అనుమతితో నిర్వహిస్తున్న న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశానికి వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు అధికంగా ఆసక్తి కనబరుస్తున్నారు. గీతం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బి.ఎ., ఎల్ఎల్‌బి (ఆనర్స్) కోర్సును, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ తో కలసిన ఎల్ఎల్‌బి ఆనర్స్ కోర్సును, మూడేళ్ల ఎల్ఎల్‌బి కోర్సును, ఏడాది కాలవ్యవధి గల ఎల్ఎల్ఎమ్ (సైబర్ ఫోరెన్సిక్, మేరీటైమ్, సర్వే & రెవెన్యూ లా ) కోర్సును నిర్వహిస్తున్నారు.

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2019) లేదా లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్ (ఎల్‌శాట్-2019) లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పై కోర్సులలో నేరుగా ప్రవేశాలు కల్పిస్తామని స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు తెలిపారు.

గీతం స్కూల్ ఆఫ్ లా లో ప్రవేశం పొందగోరే వారు వివరాలకు గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను పరిశీలించవచ్చునన్నారు.

# వైజాగ్ డాన్స్‌తోన్ ఆలోచన కొత్తగా ఉంది

- వీ-టీం కార్యక్రమాలతో విశాఖ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతోంది
- జివిఎంసి కమీషనర్ హరినారాయణ




విశాఖ సిటీ: ఆరోగ్య వైజాగ్ , ఆరోగ్య భారత్ అనే నినాదంతో ఇంతవరకు పాశ్చాత్య దేశాలలో జరిగే అత్యంత వినోదభరిత, ఆహ్లాదకర, వినూత్నమైన రీతిలో డాన్స్‌తోన్ అనే ప్రత్యేకమైన డాన్సింగ్ రన్‌ని విశాఖ వేదికగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేస్తున్న రన్ భారత దేశంలో మొట్టమొదటి సారి జరుగుతుందని, ఇది ఆరోగ్యం కోసం , ఆనందం కోసం , నవ్వుతు , నృత్యం చేస్తూ అందరు పరుగెడుతుండం చాలా కొత్తగా ఉంది మరియు చాలా మంచి ఆలోచన అని జివిఎంసి కమీషనర్ హరినారాయణ తెలియజేశారు.

ఈవెంట్‌కు సంబంధించి పోస్టర్‌ను కమిషనర్ ఛాంబర్‌లో లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కమిషనర్ హరినారాయణ మాట్లాడుతూ ఇలాంటి సంగీత నృత్య పరుగుని ఇంత వరకు చూసి ఉండరని, ఇందులో ప్రత్యేక నృత్యాలు, ఫ్లాష్ మోట్స్, జుమ్బా, పంజాబీ డోల్, తీన్మార్, డాన్స్ సెల్ఫీస్ వంటివి ప్రత్యేక ఆకర్షణ గ నిలుస్తాయని. విశాఖ లో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం వలన విశాఖ బ్రాండ్ ఇమేజ్ పెరగడంతో పాటు, ఒక సరికొత్త అనుభూతుని పొందుతారని తెలియజేశారు. అలాగే ఇది ఎటువంటి పందెం కాదు కనుక ప్రతి ఒక్కరు, వయో బేధం లేకుండా చిన్న, పెద్ద అందరు వొచ్చి పాల్గొనేలా దీనిని రూపొందించారని అన్నారు. అనంతరం వీ-టీమ్ చైర్మన్ వీరుమామ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 5:30 ప్రారంభం అయ్యే ఈ డాన్స్‌తోన్ విశ్వప్రియ నుండి మొదలయ్యి ఎంసీఏ వరకు చేరుకొని మళ్లీ విశ్వప్రియకు చేరుకోవడంతో ముగుస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి టీ షర్ట్ , ప్రశంసా పత్రం మరియు ఆహార పానీయాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవంలో పాల్గొనాలి అనుకునే వారు బుక్ మై షో ద్వారా , మరియు 9030598236 నంబర్లలో సంప్రదించి పొందవచ్చునని పేర్కొన్నారు. మరెందుకు ఆలస్యం.. కేవలం బ్రెజిల్, అమెరికా, ఆస్ట్రేలియా లాంటి దేశాలలో జరిగే ఈ వినూత్నమైన ఈవెంట్ కు విశాఖ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందని వీరు మామ తెలియజేశారు. పోస్టర్ ఆవిష్కరించిన వారిలో ఈవెంట్ మేనేజర్ ఉదయారెడ్డి, బ్రాండింగ్ మేనేజర్ సమిధ, కార్పొరేట్ సేల్స్ మేనేజర్ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# కోడికత్తి కేసులో శ్రీనివాస్‌కు అస్వస్థత



రాజమహేంద్రవరం : విశాఖ విమానాశ్రయంలో వైకాపా అధినేత జగన్‌పై కోడికత్తితో దాడి చేసిన కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న శ్రీనివాసరావు అస్వస్థతకు గురయ్యాడు. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న అతడిని ఆస్పత్రికి తరలించారు.

మలేరియా జ్వరంతో బాధపడుతుండటంతో చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్న శ్రీనివాస్‌కు జైలులోని ఆస్పత్రిలో చికిత్స అందించినా ఫలితం లేకపోయింది.

దీంతో సోమవారం రాత్రి 9.45 నిమిషాలకు అత్యవసరంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఖైదీల వార్డుకు తరలించి వైద్యుడు డా. నాయక్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు.

ప్రస్తుతం శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని నాయక్ తెలిపారు. ఎప్పటికప్పుడు ఆయన ఆరోగ్య పరిస్థితిని ఉన్నతాధికారులు అడిగి తెలుసుకుంటున్నారు.

## శ్రీవారి నగలరవాణా దుమారంపై

# సీఎస్‌కు నివేదిక



అమరావతి: తిరుమల శ్రీవారి నగల తరలింపులో వస్తోన్న ఆరోపణలపై విచారణ నివేదిక సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యానికి చేరింది. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్ సింగ్‌ను సీఎస్ ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో తితిదే ఈవో అనిల్ సింఘాల్‌తో పాటు విజిలెన్స్, పీఎన్‌బీ అధికారులను మన్మోహన్ విచారించారు. అనంతరం మంగళవారం సీఎస్‌తో భేటీ అయి విచారణ నివేదికను ఆయనకు అందజేశారు.






# ప్రపంచకప్‌లో ధోనీయే కీలకం: కిరణ్‌మోరే



ముంబయి: రాబోయే ప్రపంచకప్‌లో భారత జట్టులో మహేంద్ర సింగ్ ధోనీ కీలకంగా మారతాడని అన్నారు టీమిండియా మాజీ సెలెక్టర్, వికెట్ కీపర్ కిరణ్‌మోరే. రాయల్ ఛాలెంజర్స్‌తో చెన్నై మ్యాచ్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ధోనీ ఆటతీరుపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. మోరే మాట్లాడుతూ ప్రపంచకప్‌లో టీమిండియాలో ధోనీ తప్పకుండా కీలక ఆటగాడిగా ఉంటాడని చెప్పారు. కొద్దిరోజులుగా ధోనీ ఫామ్‌పై వస్తోన్న విమర్శలను ఆయన కొట్టిపారేశాడు. అంతర్జాతీయ ఆటగాళ్లకు వయసుతో సంబంధం లేదని ఫిట్‌నెస్ ఉంటే చాలని అన్నారు. రాయల్ ఛాలెంజర్స్‌తో మ్యాచ్‌పై స్పందిస్తూ.. ఈ మ్యాచ్‌లో ధోనీ అద్భుతంగా ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతడు వయసుతో సంబంధం లేదని, అది కేవలం సంఖ్యేనని నిరూపించాడు. ఈ ఐపీఎల్‌లో ధోనీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో అతడు 48 బంతుల్లో 84 పరుగులు చేసి అమాంతం చెన్నైను గెలిపించినంత పని చేశాడు. ఇలాంటి ఇన్నింగ్స్ చూస్తే ధోనీ కెరీర్ ఆరంభ రోజులు గుర్తొచ్చాయి అని మోరే పేర్కొన్నారు. అలాగే సచిన్ తెందుల్కర్, రాహుల్ ద్రవిడ్ కూడా తమ కెరీర్ చివరి రోజుల్లో బాగా రాణించారని మోరే గుర్తుచేసుకున్నారు. కాగా ఇప్పటికే మూడుసార్లు చెన్నైని ఐపీఎల్ విజేతగా నిలిపిన ధోనీ ఈ సీజన్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. ఏడు మ్యాచుల్లో 104.66 సగటుతో మొత్తం 314 పరుగులు చేశాడు. మరోవైపు ధోనీ ఈ సీజన్‌లో ఇంకో ఘనత సాధించాడు. ఐపీఎల్‌లో 200 సిక్సులు కొట్టిన తొలి భారత ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. మొత్తంగా 203 సిక్సులు బాది దూసుకుపోతున్నాడు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com